



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 పేజీలు 14

### ఉమ్మడి కొందుర్గు మండలాన్ని

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 4): ఉమ్మడి కొందుర్గు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని టేకులపల్లి–ఉత్తరాస్‌పల్లి మధ్యను వాగుపై నిర్మాణం చేయనున్న వంతేన పనులకు భూమి పూజ చేశారు. అలాగే భైరంపల్లి వద్ద నిర్మాణం చేయనున్న వంతెన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కొందుర్గు మండల కేంద్రం శివారులో గంగన్నగూడ వెళ్లే రోడ్డులో వాగు పై హైలేవల్ వంతెన నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గంగన్నగూడ వంతెన నిర్మాణం కోసం మంజూరైన నిధులు 40 లక్షలు సరిపోవని, ప్రస్తుతం హెచ్‌ఎండిఏ నిధులు ఒక కోటి 26 లక్షలతో హైలేవల్ వంతెన నిర్మాణం చేయడం జరుగుతుందని, ఎంత భారీ వర్షం కురిసినా, రాకపోకలకు ఎలాంటి అటంకాలు ఎదురుకావని అన్నారు. అనంతరం మండల పరిధిలోని తంగళ్లపల్లి కుక్కల వాగు వద్ద నిర్మాణం చేయనున్న వంతెన పనులకు భూమి పూజ చేశారు. దీంతో కొందుర్గు మండలంలోని దాదాపు అన్ని వాగులపై వంతెనలు నిర్మాణం కానున్నాయని మండల వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతకు ముందు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను సందర్శించారు. గురుకుల విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడారు. భోజనం ఎలా ఉంది, మోను ప్రకారం మీకు భోజనాన్ని అందజేస్తున్నారా అంటూ ఎమ్మెల్యే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గతంలో పాఠశాలకు వచ్చిన సమయంలో విద్యార్థులు పాఠశాలలో ప్యాన్లు, లైట్లు లేవని చెప్పారని, అందుకోసం తాను తెచ్చిన ప్యాన్లను, లైట్లను విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా చెప్పాలని, పాఠశాల కొందుర్గు మండలం నుంచి ఎక్కడికి పోదని, త్వరలోనే ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎ కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ చిట్టెం దామోదర్‌రెడ్డి, కె రాములు గౌడ్, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్, కెకె కృష్ణ, జితేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మంగులాల్ నాయక్, బి నరేందర్, రాయికంటి రామస్వామి, చెవేళ్ల కృష్ణయ్య, ఎల్ రామకృష్ణారెడ్డి, జంగయ్య గౌడ్, విక్రంరెడ్డి, ఆర్ కృష్ణారెడ్డి, టి గోపాల్, వేణు, సత్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వజ్రమ్మ, పి యాదయ్య, అంజిరెడ్డి, మంత్రి మల్లేష్, పద్మారెడ్డి, రాజేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన మండల నాయకులు...

- మండలంలోని పలు సమస్యలను సీఎంకు వివరించిన నాయకులు
- బొంరాస్ పేట్‌కు అగ్రికల్చర్ యూనివర్సిటీ ఇవ్వాలని కోరిన నాయకులు



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04 ):** రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మండల నాయకులు గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి వివరించారు. బొంరాస్ పేట్ మండలానికి అగ్రికల్చర్ యూనివర్సిటీ, మరిన్ని ప్రభుత్వ కొత్త ప్రాజెక్టులు మండలానికి కేటాయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ, మండలానికి కేటాయించిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను, రోడ్లను త్వరితగతిన మార్చిలోపు పూర్తిచేస్తే మిగతావి కేటాయిస్తానని రాష్ట్ర ఉపాధిహామీ కౌన్సిల్ సభ్యుడు గండిడ్ నరసిములు గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

**- లడ్డు వేలం, అన్నదానంతో ఉత్సాహభరిత వాతావరణం**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. లడ్డు వేలం, అన్నదాన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా అదనపు కలెక్టర్ లు డి. విజయేందర్ రెడ్డి,రాధిక గుప్తాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకోవడం సంతోషకరమైన విషయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో హరి ప్రియ,టీజీవో అధ్యక్షుడు వినోద్ కుమార్,ఏవో రాంమోహన్,డిఆర్డీవో సాంబ శివరావు, తదితర జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఉద్యోగులు, మహిళా సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేయగా అందరూ భక్తిపూర్వకంగా స్వీకరించారు. సాంప్రదాయ వాతావరణంలో జరిగిన ఈ వినాయక నిమజ్జనోత్సవం ఉద్యోగులందరిలో ఆనందాన్ని నింపింది.

# పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉంది కలిసికట్టుగా ముందుకు వెళ్దాం

**అభ్యర్థులను గెలిపించుకుందాం : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే సత్తా పార్టీకి ఉందని,గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు కేటాయిస్తామని సీనియర్స్ జూనియర్స్ అనే తేడా లేకుండా పార్టీ జెండా ఎజెండాపై ముందుకు వెళ్దాం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మిగతా 2లో

# జిఎస్టీ తొలగింపుతో పాలసీదారులకు ఎంతో ప్రయోజనం

- కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- లియాఫీ–1964 వల్లనే సాధ్యమయింది
- లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ వికారాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి



వికారాబాద్ మేజర్ న్యూస్ (ఆసెప్టెంబర్ 04)ః భీమా అందరికీ అవసరమనీ జీఎస్టీ లేకుండా భీమా మరింత అందరికీ చేరువ అవుతుందనీ లైఫ్ ఇన్స్యూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ వికారాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి అన్నారు. మిగతా 3లో

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): మండలంలోని మండలంలోని ప్రభుత్వ జూనియర్ కేజీబీవీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. గురువారం జిల్లా యువజన సంఘం అధికారి ఐశయ్య ఆధ్వర్యంలో "మేరా భారత్" వారిచే "ఏక్ పెడ్ మా కె నాంపే" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, కళాశాల ప్రిన్సిపాల్ మంగరాజు, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు భార్గవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తితో ఎదగాలి

★జేబీకే స్మార్ట్ బజార్‌ను ప్రారంభించిన అందేలా శ్రీరాములు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):బిజెపి కార్యకర్తలు స్వయం శక్తితో ఎదగాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందేలా శ్రీరాములు అన్నారు. మహేశ్వర నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గురువారం గణేష్ చించోలే నూతన జేబీకే స్మార్ట్ బజార్ ప్రారంభోత్సవానికి అందేలా శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అందేలా శ్రీరాములు గణేష్ చించోలేకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, జల్ పల్లి బిజెపి అధ్యక్షులు మనోజ్ కుమార్, అసెంబ్లీ బిజెపి కన్వీనర్ సంతోష్, బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బిజెపి కార్యదర్శి షేర్ సింగ్, బీజేవైఎం నాయకులు గోడ హరికృష్ణ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణనాధుని సన్నిధిలో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): బాలాపూర్ బడా గణనాధుని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ గణనాధుని సన్నిధిలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి, స్వామివారి లడ్డును ప్రసాదించారు.

# పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉంది కలిసికట్టుగా ముందుకు వెళ్దాం





**మొదటిపేజీ తరువాయి...** గురువారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్ లో మునిసిపాలిటీ అధ్యక్షుడు మానయ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆమనగల్లు మండలం, మునిసిపాలిటీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నైపుణ్యా శిక్షణ కేంద్రం స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ, 10 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. స్థల సమస్య కారణంగా ఆలస్యం అవుతుందని ఎమ్మెల్యే చెప్పారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఇందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి రాబోవు రోజుల్లో మంచి పదవులు లభిస్తాయని అందరూ కలసికట్టుగా ముందుకు నడవండి మీ వెనుకాల నేను ఉంటానని భరోసా కల్పించారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరినీ కలుపుకుపోయి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని ఆయన గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పత్రికల్లో ఒకరిని విమర్శించే పని పెట్టుకోవద్దని విజయం వైపు ప్రయాణించాలన్నారు. వర్గ విభేదాలు కల్వకుర్తిలో ఏమీ లేవని కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో జూనియర్ కళాశాల, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకెళ్లాలని కల్వకుర్తి మున్సిపాలిటీకి ధీటుగా ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకుందామన్నారు. మునిసిపాలిటీ ని అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్లు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని మున్సిపాలిటీకి 333 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇప్పటికిప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహించిన మున్సిపాలిటీనీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, ఆకర్షితులై బిజెపి ,బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, మంగ్లీ రాములు, నిట్ట నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, భాస్కర్ రెడ్డి, ధనంజయ, గుర్రం కేశవులు, ఖలీల్ ,రమణారెడ్డి, జగన్, అనంతరెడ్డి, దారెడ్డి అంజన్ రెడ్డి, వస్పుల శ్రీశైలం, శ్రీకాంత్, కృష్ణ నాయక్, ప్రసాద్, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్ర నిర్వహించే భక్తులకు మీర్ పేట్ సిఐ శంకర్ సూచనలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): గణేష్ మండపాల నిర్వాహకులకు మహా గణనాథులను శోభయాత్రకు నిర్వహించే భక్తులకు మీర్ పేట్ సీఐ శంకర్ కుమార్ ప్రత్యేక సూచనలు చేశారు. ఈనెల ఆరవ తేదీన నిమజ్జనాలకు తరలి వెళుతున్న విగ్రహాలను తీసేటప్పుడు మరియు శోభాయాత్ర చేసేటప్పుడు కరెంటు స్తంభాలకు, వైర్లకు దూరంగా ఉండాలని, ఒకవేళ మధ్యలో ఎక్కడైనా ఎలక్ట్రికల్ వైర్లు కిందకు ఉన్నట్లయితే విద్యుత్ శాఖ వారిని సంప్రదించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో ఇనుప వస్తువుల తోటి తడిగా ఉన్న కర్రలతో వాటిని తొలగించే పని పైకి లేపే ప్రయత్నం చేయవద్దని భక్తులను హెచ్చరించారు. శోభాయాత్రలు పెద్ద పెద్ద శబ్దాలు చేసే డీజె లను లౌడ్ స్పీకర్లను ఎట్టి పరిస్థితులను ఉపయోగించరాదని కోరారు. ఒకవేళ ఎవరైనా ఉపయోగించి నట్లయితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఆయన నిర్వాహకులకు హెచ్చరించారు. నిమజ్జనం ఊరేగింపులు చేసేటప్పుడు ఎట్టి పరిస్థితులలోనూ రోడ్డుకు ఎడమవైపులో వెళుతూ వచ్చే పోయే వారికి దారి ఇవ్వాలని దీనికై వాలంటీర్లను పెట్టుకోవాలని కోరారు. నిమజ్జనం ఊరేగింపు ఉపయోగించే ట్రక్కు ట్రాక్టర్ ఇతర వాహనాలను ఉపయోగించేటప్పుడు అనుభవజ్ఞులైన డ్రైవర్లను పెట్టుకోవాలని సూచించారు. ఊరేగింపు సమయంలో చిన్న పిల్లలు వాహనాల కిందకి వెనకాలకు వెళ్లే ప్రమాదం ఉంది కావున ఊరేగింపు ఉపయోగించే వాహనాన్ని చుట్టుపక్కల వాలంటీర్లను నియమించాలని తెలిపారు. నిమజ్జన సమయంలో ఎట్టి పరిస్థితులలోనూ చిన్న పిల్లలను చెరువుల దగ్గరకు తీసుకురావద్దని ఊరేగింపు సమయంలో ఏవిధంగా వారి చేతివాటాన్ని ప్రదర్శిస్తారు. కావున భక్తులు వారి సెల్ ఫోన్లు, పర్సులను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. పై సూచనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరిస్తూ శోభాయాత్రను సంతోషంగా జరుపుకోవాలని మీర్ పేట్ పోలీస్ సిబ్బందితోపాటు సీఐ శంకర్ కుమార్ నాయక్ కోరారు.

# జిల్లా మహాసభకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావాలి

▶▶ అత్యంత వైభవంగా జిల్లా మహాసభలను నిర్వహిద్దాం ▶▶ ఈనెల 26న జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

▶▶ ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) ఈనెల 26 న మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలించాలని జిల్లా మహాసభ కమిటీ చైర్మన్ సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు పిలుపునిచ్చారు. కందుకూరు మండలం కొత్తూరు గేటు వద్ద మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా,కార్యదర్శి సురేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్,టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా మహాసభలను మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక జర్నలిస్టు నిరంతరం కృషి చేయాలని దాంతోపాటు కొత్త సభ్యులను యూనియన్ లో చేర్పించుకుంటూ సంఖ్యా బలం పెంచుకుంటూ సంఘం అభివృద్ధితోపాటు జిల్లా మహాసభలను చరిత్రలో నిలిచిపోయే విధంగా ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ మహాసభలకు జిల్లా మంత్రులు ఐఏఎస్ ఆఫీసర్లు వివిధ రంగాల నుండి విఐపి లను ఆహ్వానించడం జరుగుతుందని మహాసభలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకుంటూ ఘనంగా నిర్వహించడానికి జర్నలిస్టులు అందరూ కృషి చేయాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులు ఐక్యమత్యంగా కలిసి పని చేసుకుంటూ ముందుకు సాగాలని జిల్లా మాసభలు విజయవంతం అయ్యేవరకు ప్రతి వారికి కేటాయించిన పని పూర్తి చేసి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్, కందుకూరు,మహేశ్వరం, సరూర్నగర్ మండలాల నుండి ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జిఎస్టీ తొలగింపుతో పాలసీదారులకు ఎంతో ప్రయోజనం

**మొదటిపేజీ తరువాయి...** జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తొలగింపు ప్రకటన నేపథ్యంలో గురువారం లియాఫీ ఆధ్వర్యంలో వికారాబాద్ ఎల్ఐసి బ్రాంచ్‌లో ఏజెంట్లు పాలసీదారులు ఆఫీసు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లైఫ్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై ఉఖిఖీ తొలగింపు ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ లక్ష్యం కోసం అవిశ్రాంతంగా పనిచేసిన మా నాయకులందరి సమిష్టి కృషి ఫలితమే ఈ విజయం అన్నారు. ఈ చారిత్రాత్మక విజయం ఉద్యమంలో లియాఫీ -1964లోని ప్రతి సభ్యునికి గర్వకారణమన్నారు. ప్రారంభం నుండి లియాఫీ -1964 భీమాపై ఉఖిఖీకి వ్యతిరేకంగా నిరంతరం తన స్వరాన్ని లేవనెత్తిందనీ పేర్కొన్నారు. వివిధ స్థాయిలలో ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వం మరియు ఎఖీఆంఎ రెండింటి నుండి దిద్దుబాటు చర్యలను డిమాండ్ చేసిందన్నారు. ఈ కీలకమైన సంస్కరణ కోసం ఒత్తిడి చేయడానికి లియాఫీ -1964 నాయకుల అంకితభావంతో కూడిన ప్రతినిధి బృందం గౌరవనీయులైన భారత ప్రధానమంత్రికి పదేపదే విజ్ఞప్తులు చేయడంతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రిని వ్యక్తిగతంగా కూడా కలిసిందనీ వివరించారు. ఈ డిమాండ్‌ను అత్యున్నత స్థాయిలో వినిపించేలా చూసుకుంటూ, మేము అనేక మంది పార్లమెంటు సభ్యుల ముందు కూడా విజ్ఞప్తులు సమర్పించామన్నారు. గత మార్చి నెల 19వ తేదీన లియాఫీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో 25 వేల మంది ఏజెంట్లతో జరిగిన శాంతియుత నిరసన మహాధర్నాలో ఉఖిఖీ తొలగింపు ప్రధాన డిమాండ్ అనీ పేర్కొన్నారు. డిల్లీ ధర్నాకు ముందే లియాఫీ ఆలిండియా నాయకులు ఎస్ బి శ్రీనివాసా చారి, సింగారపు శ్రీనివాస్, పూరి వెంకటేశం, ఃఔ చారి గార్ల మరియు హైదరాబాద్ డివిజన్ కౌన్సిల్ నేతృత్వంలో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రలలోని ప్రతీ ఒక్క ఓఖ నీ కలిసి ఉఖిఖీ తొలగింపుకు కృషి చేయాలని కోరుతూ మెమొరాండంలు ఇచ్చామన్నారు.

దేశంలోని 545మంది లోక్ సభ సభ్యులు, 245మంది రాజ్యసభ సభ్యులకు పార్లమెంట్ సమావేశాల్లో ఇన్స్యూరెన్స్ పాలసీలపై ఉఖిఖీ తొలగింపు అంశంపై చర్చించా లంటూ ఒక డ్రాఫ్ట్ తయారు చేసి ఈమెయిల్స్ ద్వారా పంపించామన్నారు. అంతకుముందు పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకంటే ముందు దేశవ్యాప్తంగా అన్ని ఒఎఅ బ్రాంచి ఆఫీసుల ముందు నిరసన, గేట్ ధర్నా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి విజయేందర్, కోశాధికారి పాండు, కన్వీనర్ కృష్ణకుమార్, జాయింట్ సెక్రటరీ విజయ భాస్కర్ రెడ్డి, క్లియ కన్వీనర్ కే ఎస్ ఎన్ రెడ్డి, మహిళా నాయకులు రాధభాయి, భాగ్య, రమాదేవి, సంతోష, కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, యాదయ్య, విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, అనంత రెడ్డి, దివాకర్, హరిచందర్, సీనియర్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా... ఉప్పు విజయ్ కుమార్ పటేల్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,04):**
మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండలం సమతానగర్‌కు చెందిన ఉప్పు విజయ్ కుమార్ పటేల్ తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ "నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్యకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిలపల్లి అంజి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ యువజన సంఘం టీ. రాజ్‌కుమార్‌తో పాటు సహకరించిన బీసీ మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు," తెలిపారు.

## పిఈటికి సన్మానం



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04):**
కులకచర్ల మండల పరిధిలోని బండి వెలికిచర్ల గ్రామం గురుకుల పాఠశాలలో 69వ ఎస్ జి ఎఫ్ పరిగి జోనల్ లెవెల్ ఖోఖో టోర్నమెంట్ కం సెలక్షన్ 2025-26 అండర్ 14,17 బాలురు బాలికలు 02-09-25 మరియు 03-09-25 న జరిగే టోర్నమెంట్ కి మొత్తం 92 టీములు పాల్గొన్నాయి. బుధవారం జరిగినపోటీలో అండర్ 14 బాయ్స్ రెండవ ప్రైజ్ దోమమండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామం అండర్ 14 బాలికలు మొదటి ప్రైజ్ దిర్సంపల్లి, రెండవ ప్రైజ్ ,అండర్ 17 గర్ల్స్ మొదటి ప్రైజ్ దిర్సంపల్లి గెలుచుకున్న సందర్భంగా పిఈటి గోపాల్‌ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవన్గి పల్లె దవఖానాలో వైద్య పరీక్షలు...

- టీబీ ముక్త భారత్ అభియాన్‌పై గ్రామ ప్రజలకు అవగాహన
- ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లు మాసుకోవాలి

**బషీరాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):** బషీరాబాద్ పరిధిలో నవల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం ఎల్ హెచ్ పి MLHP వైద్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రక్తపోటు, హెచ్ఐవి, హెూల్డ్ టీబి, మధుమేహం, వంటి వ్యాధులు ఉండేందుకుగాను ఆల్కహాల్ దూమా పానం వంటి తదితర చెడు నిర్వహించి నిర్ధారణ చేయడం జరుగుతుందని చెప్పారు. అట్టి పరీక్షలలో టీబి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ చేసిన ఆనంతరం ఆరు నెలలు ఉచిత మందులు..... నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

టీబి లక్షణాలు ఉన్న రోగులు ఎవరు కూడా భయపదాల్చి ఆవసరం లేదు వైద్యుల సూచనల మేరకు సమయానికి మందులు వాడి తగు జాగ్రత్తలు తీసుకుంటే పూర్తిగా తగ్గిపోతందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, అనిత,దుర్గ, మౌనిక,



గౌరుతా, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, టీబి సూపర్వైజర్ రహత్ అలీ..... ఆశ కార్యకర్తలు.. శ్రీదేవి, లక్ష్మి, షబానా, నవిత, సుజాత, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలీస్ శివకుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 04): పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలీస్ శివకుమార్ రెడ్డి. అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ యాదవ్ కొండని రాజు,గొడుగు తిరుపతి కరోబార్ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దోమ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాం గోవర్ధన్ రెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04):**
దొమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల అన్నపూర్ణ, ప్రభాకర్ రెడ్డి కుమారుడు మురళీధర్ రెడ్డి కుమారుని శశాంక్ రెడ్డి మొదటి పుట్టిన రోజు కోస్గిలో శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాంగోవర్ధన్ రెడ్డి ,రేషన్ డీలర్ వెంకటయ్య, గుండాల వెంకటయ్య పాల్గొని ఆశీర్వదించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి




**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):**
దొమ మండల పరిధిలోని గుండాలగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల అన్నపూర్ణ, ప్రభాకర్ రెడ్డి కుమారుడు మురళీధర్ రెడ్డి కుమారుని శశాంక్ రెడ్డి మొదటి పుట్టిన రోజు కోస్గిలో శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్ని ఆశీర్వదించిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో గ్యామా, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతు కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, చందర్,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

▶▶ బ్లాక్‌స్థాయి సమావేశంలో టిడబ్లుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ▶▶ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

జిల్లా మహాసభ ఆహ్వానకమిటీ చైర్మన్ సురేష్ ▶▶ జర్నలిస్టుల హక్కుల సాధనకు టిడబ్లుజెఎఫ్ కృషి : మహాసభ ఆహ్వానకమిటీ సహ కార్యదర్శి గణేష్







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాజీలేని పోరుసల్పుతున్నట్లు రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు అన్నారు. గురువారం ఆమనగల్లు మండల కేంద్రంలోని వెంకట నర్సింహ్మ గార్డెన్స్ అండ్ ఫంక్షన్ హాల్‌లో టిడబ్లుజెఎఫ్ ఆమనగల్ బ్లాక్ సాయి సమావేశం బ్లాక్ అధ్యక్షులు దర్వుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు, ఆహ్వాన కమిటీ చైర్మన్ సిలివేరు సురేష్, ఆహ్వానకమిటి సహ కార్యదర్శి శేరిబాయి గణేష్, టిడబ్లుజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్‌గౌడ్‌లు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సైదులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టిడబ్లుజెఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. గతంలోని సంఘాలకు భిన్నంగా జిల్లాలో టిడబ్ల్యూజేఎఫ్ పని చేస్తున్నదని, అందువల్లనే వివిధ సంఘాల నుండి స్వచ్ఛందంగా జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులంతా టిడబ్లుజెఎఫ్‌లో చేరుతున్నట్లు చెప్పారు. అంతకుముందు జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ సిలివేరు సురేష్ మాట్లాడుతూ ఈనెల 26న కందుకూరు మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా స్థాయి 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ జిల్లా మహాసభలకు జిల్లాలోని నలుమూలల్లో ఉండే జర్నలిస్టులందరూ హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మహాసభ ఆహ్వానకమిటి సహ కార్యదర్శి శేరిబాయి గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ తదితరాలతో పాటు అనేక అంశాలతో కూడిన డిమాండ్స్‌ను మహాసభ తీర్మానించవలసి ఉన్నందున ప్రతి జర్నలిస్టు విధిగా జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మహసభ విజయవంతానికి బ్లాక్ స్థాయి సమన్వయ కమిటీ ఎన్నిక జరుపగా సమన్వయ కమిటీకి అధ్యక్షులుగా ఎండి యూనూస్, సభ్యులుగా డి.శంకర్, ఆర్. నర్సింహ్మ,, ఏ.చంద్రశేఖర్, చప్పిడి తిరుపతి ,చాట్ల యాదగిరి, చంద్రకుమార్, మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన టిడబ్లుజెఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యకు చల్లా సురేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): కడ్తాల్ మండలం వంపుగూడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుడి ఉత్సవమండపాన్ని గురువారం కాంగ్రెస్ సీనియర్ నేత చల్లా సురేందర్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు, గ్రామస్థులు, భక్తులతో కలిసి ఆయన గణనాధుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతియేటా వినాయకచవితిని పురస్కరించుకొని నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవకమిటిని అభినందించారు. గ్రామస్థుల హితాన్ని కాంక్షించి నిర్వహించే దైవ కార్యక్రమాలకు తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లంపల్లి మాజీ సర్పంచ్, ఉత్సవకమిటి సభ్యులు, భక్తులు నాయిని నరేందర్, అమర్‌నాథ్‌రెడ్డి, కాసం శివ, మాదగారి జంగయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పోతుగంటి వంశీ, సుధాకర్, సురేష్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యకు భక్తులు ఘనమైన పూజలు





కందుకూరు, మేజర్‌న్యూస్( సెప్టెంబర్ 04): వినాయక నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు గణపయ్యకు వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని కొత్తగూడలో నవ శివాజీ యూత్ ఆధ్వర్యంలో సౌడపు శంకర్ గౌడ్( హోటల్) కుమారులు మురళి గౌడ్, వెంకటేష్ గౌడ్‌లు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మండల మైనార్టీ నాయకుడు ఎండి ఖదీర్ వినాయక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బొక్క సంజీవరెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కొత్తూర్ హనుమాన్ దేవాయలం వద్ద ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం





కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): మండలంలోని పలు గ్రామాలలో వినాయక నిమజ్జనం గురువారం వైభవంగా నిర్వహించారు.తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.నిర్వహకులు ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మేళ తాళాలు.డప్పు శబ్దాల మధ్య వినాయకుని ఊరేగించారు. యువతి యువకులు, మహిళలు ఆటపాటలతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

★ దెబ్బడగూడలో వివేకనంద యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. లడ్డూ వేలంలో కళ్లెం శ్రీనివాస్ రెడ్డి 2.10 లక్షలకు వినాయక లడ్డూ కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కొంతం జంగారెడ్డి, ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్టా రాజేందర్‌రెడ్డి, వివేకనంద యూత్ సభ్యులు పాల్గొన్నారు. ★కొత్తగూడ గణేష్ మండపం వద్ద లడ్డూ వేలంలో బొక్క అంజిరెడ్డి లక్షా రెండువేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో నిర్వహకులు భక్తులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించండి



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 4): మండల పరిధిలోని తంగళ్లపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని బిజేపి మండలాధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి కోరారు. గురువారం షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉష కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వెంకిర్యాల వాగు పొంగి పొర్లడంతో, మండల కేంద్రమైన కొందుర్గు నుంచి వెంకిర్యాల, ఆగిర్యాల, జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని కాస్లాబాద్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. షాద్‌నగర్ నుంచి కొందుర్గు మీదుగా తంగళ్లపల్లి, వెంకిర్యాల ద్వారా నవాబ్‌పేట్‌కు ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెళ్లేవని, వెంకిర్యాల వాగు రావడంతో, ఆర్టీసీ బస్సులను రద్దు చేశారని, దీంతో వెంకిర్యాల గ్రామస్థులు తంగళ్లపల్లి వరకు వచ్చి అక్కడి నుంచి తమ గ్రామం కేవలం అర కిలోమీటర్ దూరమే అయినా, వారు విశ్వనాథ్‌పూర్, గంగన్నగూడ, జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని రావిర్యాల, కాస్లాబాద్ మీదుగా 15 కిలో మీటర్ల దూరం అదనంగా తిరిగి రావాల్సి వస్తుందని, ఇది దూర బారంతో పాటు మండల కేంద్రానికి రావాలంటే ఆటోకు 50 రూపాయల చొప్పున రాను, పోను వంద రూపాయలు ఖర్చు అవుతున్నాయని లక్ష్మీకాంతరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులు రద్దు కావడంతో వెంకిర్యాల విద్యార్థులు 100 రూపాయలు ఖర్చు పెట్టుకొని కొందుర్గు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చదువుకునేందుకు వస్తున్నారని, అలాగే తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, చెర్కుపల్లి, గంగన్నగూడ గ్రామాల విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్టీసీ బస్సులు రద్దు కావడంతో అన్ని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు, వివిధ పనులపై మండల కేంద్రానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, అందువల్ల రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను కొందుర్గు నుంచి తంగళ్లపల్లి మీదుగా విశ్వానాథ్‌పూర్, చెర్కుపల్లి, గంగన్నగూడ మీదుగా నడపాలని, దీని వల్ల ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని, ఈ దిశగా చర్యలు తీసుకోని వెంటనే ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజేపి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గుండేటి శివారెడ్డి, మండల నాయకులు ఎర్ర రవి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 4): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మహేశ్వరం మండలంలో 5 ప్రీ ప్రైమరీ టీచర్, ఆయాల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి కన్నా నాయక్ అన్నారు. గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలో మహేశ్వరం పిఎస్,మన్సాన్ పల్లి యుపిఎస్, అమీర్‌పేట్ పిఎస్, నాగిరెడ్డి పల్లి పిఎస్ మాణ్యికమ్మగూడ యుపిఎస్‌లలో ప్రీ ప్రైమరీ టీచరు పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తులకు చివరి తేది ఈ నెల 6 వరకు .ప్రీ ప్రైమరీ టిచర్ల అర్హత బి.ఎడ్ లేదా టిటిసి లేదా ఇంటర్మీడియేట్ కలిగియుడాలి. జీతము 8000. వయస్సు 18 సంవత్సరాల నుండి 60 లోపు,

★ 5 ఆయాలు పోస్టులు ఆహ్వానం ★అర్హత 7వ తరగతి , వయస్సు 18 నుండి 50 సంవత్సరాలు కలిగియుండాలి.జీతం -ఆరువేల రూపాయాలు

ఆసక్తిగా ఉన్నవారు ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.మిగతా సమాచారం కోసం సంప్రదించవలసిన నెంబరు : 9885174209

# లంబాడిలపై అసత్య ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావును పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి...

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్...

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)**
లంబాడి లపై అసత్య ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు ను పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంఘాలు లంబాడి హక్కుల పోరాట సమితి బంజారా సంఘాల ఆధ్వర్యంలో గురువారం పరిగి పట్టణంలోని పూలే చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ ములనివాసులు భారత దేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినామన్నారు. 1871 సంవత్సరంలో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారని, 1931లో నిజాం రాజులు చేపట్టిన కులగణనలో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారని పేర్కొన్నారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయశభల ఆమోదంతో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ - 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారని తెలిపారు. అయితే ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సంవత్సరాలుగా గిరిజన జాబితాలో చేర్చక పోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసింది అని ఆరోపించారు. 1969 కే చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం తో


పరిగిలో ధర్నా చేస్తున్న గిరిజనులు.

ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ 108 ఆఫ్ 1976) తేదీ :19 సెప్టెంబర్ 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో సక్రమ సంఖ్య 29లో చేర్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కనని అనేక సభలలో ప్రకటించారు. కానీ 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారు. తేదీ 24/07/2025 నా వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా అని ప్రశ్నించారు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై బి ఆర్ ఎస్, బీజేపీ ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు అంగోత్ వీరేందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జరుపల్లా శీను నాయక్,సింగం, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, బి హెచ్ పి ఎస్ దోమ మండల అధ్యక్షులు చందు నాయక్, లంబాడి ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, దోమ మండల నాయకులు మూడవత్ రవీందర్, దేవనాయక్, కుల్కచర్ల నాయకులు శంకర్, పరిగినియోజకవర్గం లోని విద్యార్థిని విద్యార్థులు, సందీప్, నవీన్ నాయక్,మేధాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలకు నెలవుగా మేడ్చల్ ప్రధాన రహదారి

**● గుంతలు, కంకర తేలిపోవడంతో వాహనదారుల దైన్యం**
**: నాణ్యత లేని తాత్కాలిక పనులపై ప్రజల ఆగ్రహం**




**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4):**
దేశంలోనే అతిపెద్ద జాతీయ రహదారి ఎన్‌హెచ్-44 ఉత్తర భారతాన్ని దక్షిణ భారతంతో కలిపే ప్రధాన మార్గం. ఈ రహదారి మేడ్చల్ జిల్లా పరిధిలో దాదాపు 20 కిలోమీటర్ల మేర కొనసాగుతుంది. మేడ్చల్ పట్టణం గుండా వెళ్లే ఈ జాతీయ రహదారి ప్రస్తుతం ప్రమాదాలకు నెలవుగా మారింది. ఇటీవలి భారీ వర్షాల కారణంగా రహదారి పొడవునా గుంతలు ఏర్పడ్డాయి. కంకర తేలి పోవడంతో రహదారిపై వాహనాలు ప్రయాణించడం ప్రమాదకరంగా మారింది.



గుంతల్లో వర్షపు నీరు నిల్వవడంతో అవి కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఎగిసే దుమ్ము, ధూళి పరిసర ప్రాంతాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. జాతీయ రహదారి నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాత్కాలికంగా గుంతల్లో డస్ట్ పోసినా నాణ్యత ప్రమాణాలకు లోబడి పనులు చేయకపోవడం వల్ల కొన్ని రోజుల్లోనే మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా వాహనదారులు, ప్రయాణికులు ప్రమాద భయంతో ప్రయాణించాల్సి వస్తోంది. ప్రజలు ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి మరమ్మతులు, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# నవీన ఆదర్శలో గురుపూజోత్సవం




కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 4): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో గురువారం గురుపూజోత్సవంను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు డి.లక్ష్మి వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ వివరించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల సిబ్బందికి భవనాల పరిశీలన



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 4):** కొడంగల్ మెడికల్ కళాశాలకు ఎన్‌ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే కళాశాల ప్రారంభం అవుతుందని, ప్రస్తుతం 50 సీట్లతో తాండూర్‌లో ప్రారంభించనున్నట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కళాశాలలో సీట్ల కేటాయింపు ప్రారంభం కావడంతో వైద్యులు, సిబ్బంది కోసం ప్రిన్సిపాల్ రాజు, వైద్య సిబ్బందితో కలిసి గురువారం కొడంగల్‌లో భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో కొడంగల్‌కు మెడికల్ కళాశాల మంజూర్ అయినట్లు తెలిపారు. అనంతరం కొడంగల్‌లో నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడారు. నూతన భవనం పూర్తయ్యే వరకు మాత్రమే కళాశాల తరగతులు తాండూర్‌లో కొనసాగుతాయన్నారు. కళాశాల వైద్యులు, సిబ్బంది కొడంగల్‌లోనే ఉంటారని తెలిపారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో కళాశాల సీట్ల ఎంపిక కొనసాగుతుందని, రాష్ట్ర స్థాయి ఎంపిక త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. వైద్య కళాశాల ఈ ప్రాంత విద్యార్థులకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిడెంట్ చంద్రప్రియ, వైద్యులు సాకేత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు, ఆసిఫ్‌ఖాన్, ఎండీ.ముస్తాక్ తదితరులు ఉన్నారు.

# మారేపల్లితండాల్లో కంపోస్టు షెడ్ రేకులు చోరీ

## - పిర్యాదులు చేసిన పంచాయతి కార్యదర్శి


పెద్దేముల్ మండల మారేపల్లి తండాల్లో
కంపోస్టు షెడ్ నుండి రేకులు చోరీ అయిన దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః**
పెద్దేముల్ మండల మారేపల్లితండాల్లో గుర్తు తెలియని వ్యక్తులు పోడి చెత్త-తడి చెత్త కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంపోస్టు షెడ్‌కు వేసిన రేకులను గుర్తు తెలియని వ్యక్తలు దొంగలించారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని గత వారం రోజుల క్రితం మండల అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని పంచాయతి కార్యదర్శి అసీయ సుత్తాన తెలియచేశారు.దొంగతనం జరిగిన దానిపై పూర్తి విచారణ చేయడం జరుగుతుందన్నారు. వెంటనే సంబందిత అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉన్న రేకులు కూడ దోంగతనం అయ్యో సంఘటనలు ఉన్నాయని తండా వాసులు అంటున్నారు. వెంటనే దోంగతనం జరిగిన రేకులపై విచారణ చేపట్టి దోంగతనంకు గురైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తండి చెత్త- పోడి చెత్త కోసం వేసిన రేకులు దోంగతనం జరుగడం మండలం లో ఇదే మొదటి సారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం రెండు, మూడు రేకులు దొంగతనం జరిగినట్లు తెలసింది. వెంటనే అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉన్న రేకులు కూడ దొంగల పాటు అయ్యో ప్రమాదం ఉందని తండా వాసులు అంటున్నారు.

# శుభ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)ః**
దోమ మండల పరిధిలో ని కొత్తపల్లి గ్రామంలో బోయిని చెన్నయ్య కూతురి సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న దోమ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాంగోవర్ధన్ రెడ్డి కొత్తపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య, రేషన్ డీలర్ వెంకటయ్య,గుండాల వెంకటయ్య తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

సూర్య
www.suryaa.com



# హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే శరణ్యం

- పాలక ప్రభుత్వాలు, పత్రికా యాజమాన్యాల ఉదాసీనత మూలంగా మండలస్థాయిలో పాత్రికేయుల జీవితాలు దుర్భరంగా మారాయి
- కుటుంబాలను పక్కనబెట్టి సమాజహితానికి పాటుపడుతున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి
- టిడబ్లుజెఎఫ్ ఆమనగల్లు బ్లాక్‌స్థాయి సమావేశంలో అధ్యక్షులు దర్పుల శంకర్





ఆమనగల్లు/తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): పత్రికల యాజమాన్యాలు, పాలక ప్రభుత్వాల ఉదాసీనత వల్ల మండలస్థాయిలో పనిచేస్తున్న పాత్రికేయుల జీవితాలు దుర్భరంగా మారాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆమనగల్లు బ్లాక్ కమిటి అధ్యక్షులు దర్పుల శంకర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే శరణ్యమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని వెంకట నర్సింహ్మ గార్డెన్ లో గురువారం టిడబ్లుజెఎఫ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పూర్వపు పంచాయతి పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలాలకు చెందిన టిడబ్లుజె ఎఫ్ కమిటి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి శంకర్ మాట్లాడుతూ మండల స్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇంటి స్థలాలు, అక్రిడేషన్ , హెల్త్ కార్డుల వంటి ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు టిడబ్లుజెఎఫ్ అహర్నిషలు పోరుసల్పుతున్నట్లు చెప్పారు. పాత్రికేయుల సమసన్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్ళడానికి ఈ నెల 26న రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో టిడబ్లుజెఫ్ జిల్లా తృతీయమహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు ఆమనగల్లు బ్లాక్ పరిధిలోని 4 మండలాలకు చెందిన పాత్రికేయులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని శంకర్ కోరారు. అనంతరం పలు డిమాండ్లతో సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. ఈ సందర్భంగా మాడ్గుల మండలంతో పాటు తలకొండపల్లి మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు టిడబ్లుజెఎఫ్‌లో చేరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు యూనూస్,కోట్ల వెంకటేష్, బ్లాక్ కమిటీ, గౌరవాధ్యక్షులు ఆర్. నర్సింహ్మ, ఉపాధ్యక్షులు ఎ. చంద్రశేఖర్, చప్పిడి తిరుపతి, కార్యదర్శి వల్లబుదాస్ తిరుపతయ్యగౌడ్, హఫీజ్, కోశాధికారి చాట్ల యాదగిరి, ఆయా మండలాల జర్నలిస్టులు కాలె శేఖర్, తూర్పు శ్రీను, రాచాలపల్లి రాజు, యాదగిరి, కట్ట జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి : యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 04):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత ఆరు నెలలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ - వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ ప్రభుత్వ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ మాట్లాడుతూ... మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తరిస్తున్న కొత్త కొత్త కాలనీలు, రోడ్లు పెరుగుతున్న పట్టణ జనాభా, అవసరాలు తీర్చడం కోసం గత ఆరు నెలల క్రితం 34 మంది కార్మికులను కాంట్రాక్ట్ పేరుతో అప్పటి కమిషనర్ విధుల్లోకి తీసుకొని వారితో ఆరు నెలలుగా వెట్టిచాకిరి చేయించి చిల్లిగవ్వా కూడా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో వాతావరణ పరిస్థితుల రీత్యా డెంగ్యూ మలేరియా కలరా వంటి అంటు వ్యాధులు ప్రజలకు సోకకుండా పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పనిచేస్తూ వేతనాలు అందక పోయినా నిరంతరం పని చేశారని అన్నారు. ఇంత బాధ్యతతో వారు ప్రజల ప్రాణాలు కాపాడుతుంటే వారికి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని పాత కార్మికుల వలె వీళ్లను కూడా పర్మినెంట్ చేసుకోవాలని అర్హత కలిగిన కార్మికులకు వివిధ కేటగిరీలో ప్రమోషన్లు కల్పించాలని, 60 సంవత్సరాలు వయసు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని వారాంతపు సెలవులు పండుగ సెలవులను కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులు దాసరి బాబు, కార్యదర్శి సిహెచ్ యాదగిరి, జిల్లా కమిటీ సభ్యురాలు భారతమ్మ, బోడ నరసింహ, గిరి, ఆంజనేయులు,కే. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేటి భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరం

★మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడి కొరతను తీర్చిన ఎడ్ల కృష్ణారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):నేటి భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరమని, అలాంటి విద్యలో విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత రాకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మామిడిపల్లి దేవాలయాల కమిటీ అధ్యక్షుడు ఎడ్ల వాసుదేవా రెడ్డి అన్నారు. మామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను గ్రామస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పాఠశాలలో గల సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత ఉందని, గ్రామస్తులు వైష్ణోయ్ గ్రూప్ డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డికి తెలుపగా, స్పందించిన ఎడ్ల కృష్ణారెడ్డి పాఠశాలలో గల భౌతిక శాస్త్రం, పిటి ఉపాధ్యాయులను నియమించుకోవాలని, వారికి తమ సొంత ఖర్చులతో జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల జీతాలు చెల్లించే బాధ్యత తీసుకున్నందుకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎడ్ల వాసుదేవ రెడ్డిని ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ దేవాలయం చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, ఎండి నయీమ్ అడ్వకేట్, లాల్ సతీష్ గౌడ్, జి గణేష్ గౌడ్, కే రంగనాథ్, ఎల్ కృష్ణ, లాల్ విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ ఉత్సవ సమితి అధ్యక్షులకు ఘన సన్మానం స్వగ్రామానికి చెందిన బాలాపూర్ నివాసులు



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 04):ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణనాథుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న బాలాపూర్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ... విచ్చేసిన అతిధులకు, భక్తులకు ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా పోలీస్ సిబ్బందితో ప్రతి వివిధ శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ మహా గణనాథుని నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకట్, జోరాల ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా సెక్రటరీ గుండె నాగార్జున బాబు, సీనియర్ నాయకులు దొడ్డి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట్ మండలంలో గణనాథుడి లడ్డూలు చాలా కాస్ట్లీ

గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4) గండిపేట్ మండలంలో గణపతి నవరాత్రుల పూర్తి కావడంతో గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమాలు జోరుగా కొనసాగాయి. నిమర్జనం కార్యక్రమం లో భాగంగా గణనాథుడి లడ్డూలను మండప నిర్వాహకులు వేలంపాట వేయడం ఆనవాయితీగా వస్తుంది. నవరాత్రుల్లో అత్యంత కీలకమైనది గణనాథుడి లడ్డు ప్రసాదం. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడి లడ్డు కి చాలా గిరాకీ ఉంటుంది. లడ్డు నీ వేలం పాటలో దక్కించుకోవడానికి భక్తులు పోటీ పడుతుంటారు. అలా దక్కించుకున్న వారు అదృష్టంగా భావించడంతోపాటు అనుకున్న కోరికలు నెరవేరుతున్నాయని చెబుతుంటారు. దీంతో ప్రతి సంవత్సరం లడ్డు ను దక్కించుకోవడానికి భక్తులు పోటీ పడుతున్నారు.



నార్సింగి గ్రామంలో నెలకొల్పిన వినాయక మండపంలో 1,80,000 మాధురి సునీల్ మొదటి లడ్డుని కైవసం చేసుకోగా. 1, 05000 రెండవ లడ్డుని పత్తి విశ్వనాథ్ వేలంపాటలో తీసుకున్నారు.



నార్సింగి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో 75 వేల రూపాయలకు గణనాథ లడ్డు ని వేలం పాటలో దక్కించుకున్న జామకాయల మనోజ్ కుమార్.



శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లంబోదరుడి లడ్డు ను వేలంపాటలో మనోహర్ దంపతులు 1,60,000 రూపాయలకు వేలంపాటలో కైవసం చేసుకున్నారు.



హైదర్ షాకోట్ శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గణనాథుని లడ్డు ప్రసాదం 55 వేలకు వేలం పాటలో శారదా మనోహర్ దంపతులు దక్కించుకున్నారు.



సాయి బాలాజీ నగర్ కాలనీలో నెలకొల్పిన వినాయక మండపంలో పెద్ద లడ్డు 1,55,000కి జైపాల్ రెడ్డి , చిన్న లడ్డుని 1,10000 కి సృజన్ గౌడ్, 14 వేలకి నిఖిల్ కలశం ను వేలంపాటలో కైవసం చేసుకున్నారు.



బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక మండపాలను స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించి గణనాథుడి కి ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రనగర్ నియోజ కవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి , మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.

# వికారాబాద్ జిల్లాలోని సాగు నీటి వనరులకు ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించాలి...

- జిల్లాలోని ప్రాజెక్టుల పరిస్థితి అద్వానంగా ఉంది
- జిల్లాకు చెందిన వ్యక్తి సీఎంగా ఉన్నందున ప్రాధాన్యత ఇవ్వాలి
- సీఎంకు బహిరంగ లేఖ రాసిన బీజేపీ రాష్ట్ర నేతఉప్పరి రమేష్ కుమార్


సీఎంకు లేఖ రాసిన రమేష్ కుమార్.

**తాండూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 04):** వికారాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల పరిస్థితి అస్తవ్యస్తంగా, మరీ అద్వానంగా ఉన్నాయని, అందుకు గాను సాగు నీటి వనరులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అధిక నిధులు కేటాయించాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు తాండూరు లోని ఆయన నివాసం నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి సాగు నీటి వనరుల స్థితి గతుల గురించి బహిరంగ లేఖ రాసి మీడియా ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తునందున సంతోషం అని రమేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర సీఎంగా ఉన్నందున జిల్లా అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుంది అని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. నేను రాస్తున్న లేఖ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్యేశ్యాలు లేవని ఓ రైతు బిడ్డగా లేఖ రాస్తున్నట్లు రమేష్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్టంలోనే వికారాబాద్ జిల్లా సాగు నీటి వనరుల విషయంలో బాగా వెనుక బడి ఉందని అన్నారు. జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు గా కోట్ పల్లీ ప్రాజెక్టు ఉన్నదని ఈ ప్రాజెక్టు నుండి సాగు నీరు 9200ఎకరాలకు అందించవాల్సి ఉండగా సగం మేరకే అందుతుంది అని అన్నారు. అందులో కూడా ఒక్క తడి పంటకే నీరు వదులుతున్నారు అని అన్నారు. ఈ ప్రాజెక్టు కేపాసిటీ 14000వేల కు పెంచి, ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలు పూర్తి స్థాయిలో మారామ్మతులు చేయాలి అన్నారు. అలాగే జూంటీ పల్లీ, సర్పన్ పల్లీ, లక్న పూర్, తదితరప్రాజెక్టు ల పరిస్థితి ఘోరంగా ఉంది అని అన్నారు. సాగు నీరు అందించడానికి అదనపు వనరులు ఎలా సమాకుర్చుకోవచ్చు అనే దానిపై సమగ్ర నివేదిక రూపొందించాలి అని కోరారు. జిల్లాలో ప్రధానంగా మూసి, కాగ్నా లాంటి నదులు ప్రవహిస్తున్నాయి అని, క్యాచ్ మెంట్ ఏరియా కారణంగా మూసి నది పై ఎలాంటి చెక్ డ్యామ్ కట్టలేని పరిస్థితి ఉంది అని అన్నారు. దారుర్, తాండూరు, యాలల, బషీరాబాద్, మండలాల మీదిగాకాగ్నా జలాలు వృధాగా కర్ణాటక వైపు వెళుతున్నాయి అని అన్నారు ప్రతి ఏటా 14టీఎంసీ ల నీరు కర్ణాటక కు వెళుతున్నాయి అని అన్నారు. ఈ ప్రాంతం లో ఆరు టీఎంసీ రిజర్వాయర్ నిర్మిస్తే ఇక్కడి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. కొడంగల్ ఎత్తి పోతల పథకాన్ని వికారాబాద్ జిల్లా వరకు పొదగించాలి అని అన్నారు. పాలమూరు... రంగా రెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టు లో భాగంగా లక్ష్మి దేవి పల్లీ లో నిర్మించిన రిజర్వాయర్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం చెతులు ఎత్తి వేసింది అన్నారు. ఈ రిజర్వాయర్ ను పూర్తి చేసి పరిగి కి నీళ్లు అందించాలి, కాగ్నా నది పై ప్రాజెక్టు రూప కల్పన చేయాలి, కొడంగల్ ఎత్తి పోతల పథకాన్ని తాండూరు వరకు పొదగించాలి, కోట్ పల్లీ, జూంటీ పల్లీ ప్రాజెక్టు ల అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులు అందించాలి అని బీజేపీ నేత రమేష్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి


విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)** : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించి విద్యార్థులను అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు ఎక్కడికక్కడా స్థానిక నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు. యువజన సంఘాలు, రాజకీయ నాయకులు వృధా ఖర్చులతో ఆడంబరాలకు పోకుండా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని, దాని ద్వారా ఎంతో మంది పేదపిల్లకు నాణ్యమైన విద్య అందించవచ్చునని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సూచన మేరకు పాఠశాలలో మరుగుదొడ్ల మరమ్మత్తులు, సిసి కెమరాలు, ప్రహారి గోడ మరమ్మత్తు సొంత నిధులతో చేయిస్తానని ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డికి హామి ఇచ్చారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రామదాసు, అనురాధ, భవాని, భాషయ్య అమరేశ్వరి, రాజు, విజయ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేఆర్కే కళాశాల్లో వైభవంగా తేజ్ పండుగ



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 04):** అంకిరెడ్డి పల్లి కె.ఆర్. కె. డి.ఎడ్ కళాశాల మరియు డా. వై.ఎస్.ఆర్ డి ఎడ్. కళాశాల్లో తేజ్ పండుగను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. గురువారం కళాశాలో విద్యర్థులు జరిపిన తేజ్ పండుగకు ముఖ్య అతిధిగా కళాశాలల చైర్మన్ కె. రాధాకిష్ణ రెడ్డి విచ్చేసి తేజ్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ తన కళాశాలల్లో విద్యార్థులు ఈ పండుగను జరుపుకోవడం అభినందనీ యమన్నారు. షేడ్యూల్ తెగలకు చెందిన మహిళలకు తేజ్ పండుగ చాల ప్రత్యేకమైనదన్నారు. మహిళలు ఉపవాసం, భక్తి, మరియు వైవాహిక ఆనందం కోసం భక్తి శ్రలలో, పూజలు నిర్వహించి ఆటలు, నృత్యాలు నిర్వహించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అయిన దీపిక మరియు జ్యోతి, సాంబరెడ్డి, అనురాధ పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ హరీశ్వర్ రెడ్డి 2వ వర్ధంతి

- నివాళ్ళు అర్పించిన కుటుంబ సభ్యులు...


హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కీర్తిశేషులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణంలో బృందావన్ గార్డెన్‌లో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజా దేవీ, కొడుకులు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, దంపతులు, అనిల్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి నివాళు అర్పించారు. అనంతరం బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో హరీశ్వర్ రెడ్డి చేసిన సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసుకున్నారు.


హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు.

## రేపు తాండూరు టౌన్‌లో నియోజకవర్గం స్థాయిలో చెక్‌ల పంపిణీ

- కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్ ల పంపిణీ
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదిగా శ్రీకారం



**తాండూరు ,మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 04):** తాండూరు నియోజకవర్గం స్థాయిలో రేపు శనివారం నాడు తాండూరు టౌన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్‌కు సంబందించిన లబ్ధిదారులకు చెక్‌లు పంపిణీ చేయనున్నారు. ఈ చెక్ లను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదిగా పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. ఇందులో సెగ్మెంట్ లోని బషీరాబాద్, పెద్దేముల్, తాండూరు, మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్, చెక్‌లతో పాటు ముఖ్య మంత్రి సహాయ నిధుల కింద మంజూరైన చెక్ లను పంపిణీ చేయడానికి అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ప్రజాప్ర తినిధులు, పార్టీ నేతలు, సంబంధిత అధికారులు హాజరు కావాలి అని వారు పేర్కొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయం

- ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి




**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల గురుకుల పాఠశాలలో జరిగిన జోనల్ స్థాయి ఖో ఖో క్రీడలో కుల్కచర్ల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించిన సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా క్రీడలకు సంబంధించి ప్రత్యేక కోటా ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థుల క్రీడా అభ్యున్నతి కోసం కృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు హిరిబాయిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు ఉన్నారు.

# మేడ్చల్ డిపో వద్ద ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ఆందోళన

● బస్సుల సమస్యలపై పరిష్కారం కోరుతూ విద్యార్థుల నిరసన

● 10 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ : డిపో మేనేజర్




**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4):**
మేడ్చల్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి సిటీలోని కళాశాలలకు నిత్యం వేల సంఖ్యలో విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. అయితే సరైన సమయానికి బస్సులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం మేడ్చల్ ఆర్టీసీ డిపో వద్ద భారీ దర్నా నిర్వహించారు. విద్యార్థులు ఉదయం బస్సులు ఆలస్యంగా రావడం వల్ల కళాశాలలకు 10 గంటల తరువాతే చేరుకోవాల్సి వస్తుందని, సాయంత్రం బస్సులు రాక ఇళ్లకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తున్నదని, దానివల్ల ప్రమాదాల ప్రమాదం ఎక్కువవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారంగా మారిన బస్ పాస్ ఛార్జీలు తగ్గించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ నిరసనలో 500 మంది విద్యార్థులు పాల్గొని డిపో నుండి బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. పరిస్థితిని గమనించిన డిపో మేనేజర్ అక్కడికొచ్చి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను నోట్ చేసుకున్నారు. 10 రోజుల్లోపే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భగత్, శ్యామ్, జిల్లా కమిటీ సభ్యులు కరణ్కర్, ఆకాశ్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బాల కిరణ్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సుధీర్, రామ్, రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరపల్లిలో డంప్ చేసిన సుమారు 40 ట్రాక్టర్ల ఇసుక సీజ్

● కేసు నమోదు చేసిన పోలీసులు



**ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4):**
మండల పరిధిలోని కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మడావత్ రవికుమార్ అనే వ్యక్తి అనుమతి లేకుండా కాగ్నా నది కాలువలో నుండి ఇసుకను అక్రమంగా తవ్వి వారి గ్రామంలోనీ వైకుంఠదామము పక్కన సుమారు 30 నుండి 40 ట్రాక్టర్లు ఇసుకను నిల్వ చేశారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వప్న పిర్యాదు మేరకు ధారూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాఘవేందర్ తెలిపారు. ఇదిలా ఉండగా తహసిల్దార్ సిబ్బంది కనుసందన్నాలోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ప్రజల నుండి పుకార్లు రావడంతో దారూర్ తహసిల్దార్ సాజిదా బేగం ను వివరణ కోసం ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇకపై ఆన్లైన్‌లో...

● జల్ పల్లి ప్రజలు సద్వినియోగం చేసుకోండి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):**
ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన సమగ్ర వివరాలు ఇకపై ఆన్ లైన్‌లో అందుబాటులో ఉండనున్నాయని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పారదర్శకతకు పెద్దపీట వేసేలా సంబంధించిన సమగ్ర సమాచారాన్ని నేరుగా తెలుసుకునే వీలు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఉన్న వెబ్ సైట్‌లో మార్పులు చేసి, లబ్ధిదారుల వివరాలు, ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపు స్థితిగతులు, మొదలైన అన్ని వివరాలు కూడా తెలుసుకునే అవకాశం కల్పించినట్లు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సౌకర్యం వల్ల లబ్ధిదారులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఇకపై ఉండదని, లబ్ధిదారులు నేరుగా తమ సెల్ ఫోన్‌లో ఇందిరమ్మ ఇండ్ల వెబ్ సైట్‌ని డౌన్లోడ్ చేసుకొని, తమ సైట్ ఫోటోని నేరుగా నమోదు చేసుకో గలరన్నారు. గతంలో వార్డ్ ఆఫీసర్ల ద్వారా ఫోటో క్యాప్చర్ చేయబడేదని, ప్రస్తుతం ప్రభుత్వం



దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేసిందని, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఎటువంటి అవకతవకలు జరగకుండా అరికట్టేందుకు ప్రభుత్వం ఈ వీలును కల్పించిందన్నారు. జల్ పల్లి ప్రజలు ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# సరూర్నగర్ బడా గణేష్‌ని దర్శించుకున్న... అందెల శ్రీరాములు





గణనాథుని దర్శించుకుని, ఎస్ఎస్ బ్రాండ్ హౌస్ ప్రారంభించిన అందెల.

**బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):**
మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్లో సరూర్నగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బడంగ్ పేట్ చంద్ర విహార్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసినటు వంటి ఎస్ఎస్ బ్రాండ్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల అంజన్, డివిజన్ బిజెపి అధ్యక్షులు మిట్టపల్లి నరసింహారెడ్డి, పున్న గోవర్ధన్, బడంగ్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ళ గూడెం రామకృష్ణారెడ్డి బిజెపి బిజెవైఎం నాయకులు, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ మూర్తి నాయకులు లాల్ సందీప్, అసెంబ్లీ కో కన్వీనర్ సంతోష్, కార్పొరేషన్ బిజెపి ఉపాధ్యక్షులు సైదులు, బీజేవైఎం నాయకులు సాయి సంతోష్ బంగారు రాహుల్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్‌కి రాష్ట్ర ఎంపికలు

● సెప్టెంబర్ 9, 10 న జింఖానా

● ఎల్. బి స్టేడియాల్లో పోటీలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 4):**
రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 2025-26 ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ కోసం రాష్ట్ర స్థాయి ఎంపికలు ఈ నెల 9, 10వ తేదీల్లో నగరంలోని జింఖానా గ్రౌండ్స్, ఎల్.బి స్టేడియంలో జరగనున్నాయి. ఈ మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వై. దామోదర్ రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

**ఎంపికలు జరగనున్న క్రీడలు :**
అథ్లెటిక్స్ (స్త్రీ/పురుషులు), క్రికెట్, చెస్ (స్త్రీ/పురుషులు), క్యారమ్స్ (స్త్రీ/పురుషులు), హాకీ (స్త్రీ/పురుషులు), పవర్ లిఫ్టింగ్ (స్త్రీ/పురుషులు), స్విమ్మింగ్ (స్త్రీ/పురుషులు), టేబుల్ టెన్నిస్ (స్త్రీ/పురుషులు), వాలీబాల్ (స్త్రీ/పురుషులు), వెయిట్ లిఫ్టింగ్ (స్త్రీ/పురుషులు), బెస్ట్ ఫిజిక్స్, రెజ్లింగ్, ఖోఖో, యోగా, బాస్కెట్ బాల్ (స్త్రీ/పురుషులు), బ్యాడ్మింటన్ (స్త్రీ/పురుషులు), ఫుట్ బాల్, కబడ్డీ (స్త్రీ/పురుషులు), లక్ష్ టెన్నిస్ (స్త్రీ/పురుషులు).

**జిల్లాస్థాయి నమోదు చివరి తేదీ:**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 7వ తేదీ లోగా జిల్లా స్థాయి ఎంపికలకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని యువజన మరియు క్రీడల శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు.

**వివరాలకు సంప్రదించవలసిన చిరునామా:**
జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయం, కలెక్టరేట్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఫోన్. నంబర్,మెయిల్ ఐడీ,76609 19518, dysomed-chal@gmail.comలలో సంప్రదించగలరు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వై.దామోదర్ రెడ్డి

# హైదర్ షాకోట్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా: ఎడ్ల చరణ్ కుమార్



**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)**
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల చరణ్ కుమార్ ను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా ఎల్. శ్రీకాంత్, ఎల్ అవినాష్,లను ప్రధాన కార్యదర్శిగా పి. రాహుల్ ను, సహ కార్యదర్శి గా ఎల్. కమలాకర్, కోశాధికారిగా ఎల్. ఆదర్శ్, కార్యనిర్వాహణ సభ్యులుగా జి. శ్రవణ్ ,ఎల్. గౌతమ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎడ్ల చరణ్ మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులందరికీ రుణపడి ఉంటానని అన్నారు. దళితుల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీకేలో అవగాహన.... డోంట్ వర్రీ నేనున్నాను

● ప్రత్యేక సదస్సును నిర్వహించిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిష్ నర్ వెంకట్ రెడ్డి







**కీసర, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 04):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి సారథ్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని అహ్మద్ గూడ అర్జీకే కాలనీలో గురువారం స్థానిక నేతలతో కలిసి పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం అందుబాటులో ఉంటాను డోంట్ వర్రీ జస్ట్ కాల్ అంటూ ధైర్యం కల్పించారు.

పర్యటనలో ముఖ్యమైన కార్యక్రమాలు:

- చెత్తను ఏరుకునే కార్మికుల (వేస్ట్ పికర్స్ ప్రొఫైలింగ్ )(రాగ్ పికర్స్, అనధికార రీసైక్లర్లు, శానిటేషన్ వర్కర్లు) గురించి పూర్తి వివరాలు అనగా వ్యక్తిగత వివరాలు కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఏ రకమైన వ్యర్థాలు సేకరిస్తారు వాటి వివరాలు (ప్లాస్టిక్, లోహం, పేపర్, ఇ-వెస్ట్), పని సమయం, ఆరోగ్యం & భద్రత - సాధారణ వ్యాధులు, గాయాలు, వైద్య సౌకర్యాలు, రక్షణ. ఆదాయం & జీవనోపాధి - రోజువారీ/వారాంతపు ఆదాయం, ఎవరికి అమ్ముతారు, పొదుపు, అప్పులు సామాజిక భద్రత- ప్రభుత్వ పథకాలు, గృహం, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా తదితర వివరాల గురించి వారితో మున్సిపల్ కమిషనర్ గారు చర్చించడం జరిగింది.
- డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన,
- ఇంటింటికీ పొడి మరియు తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన
- గృహ కంపోస్టింగ్ అవగాహన
- గృహ స్థాయిలో సేంద్రీయ వ్యర్థాలను కంపోస్టింగ్ చేయడం ప్రోత్సహించడం.
- వన మహోత్సవంలో భాగంగా ఈరోజు 5630 మొక్కలు పంచడం జరిగింది.
- సింగిల్-యూజ్ ప్లాస్టిక్ అవగాహన
- సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లను నివారించడంపై అవగాహన మైక్‌తో ర్యాలి ప్రచారాలను నిర్వహించడం.
- భూగర్భ మరియు ఓపెన్ నాలలు శుభ్రం చేయడం మరియు నాలాల వద్ద బ్లీచింగ్ వేయడం జరిగింది.
- రొడ్డుకు ఇరు ప్రక్కలో ఉన్న పిచ్చి మొక్కలు మరియు పొదలు తొలగించడం జరిగింది.
- వాణిజ్య లైసెన్స్ పరిశీలన
- రోజువారీ కార్యాచరణలో భాగంగా వాణిజ్య లైసెన్సుల పరిశీలన జరిగింది.
- భువన్ సర్వే
- ఆస్తుల సర్వే నిర్వహణ, భువన్ యాప్ ద్వారా నమోదు చేశారు.
- ఇతర వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్ పుష్పలత, మున్సిపల్ కమిషనర్.వెంకట్ రెడ్డి, డీఈఈ S బాల మురళి, మున్సిపల్ మేనేజర్ .వెంకటేశం,సానిటరీ ఇన్స్ పెక్టర్ రాం రెడ్డి,ప్రజా ప్రతినిధులు,వార్డు ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది మరియు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాంబండ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):** కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఐఎఫ్ఎస్ అధికారి కృష్ణ కుమార్, స్థానిక నాయకులతో కలిసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించి ఆలయ అభివృద్ధి కోసం కావాల్సిన మరిన్ని పనుల గురించి ఐఎఫ్ఎస్ అధికారి కృష్ణ కుమార్ తో చర్చించారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రెండు బండల మధ్య కేబుల్ బ్రిడ్జి వేసేందుకు ప్రణాళిక చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా ఆలయంలో అన్ని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంఈఓ హబీబ్ అహ్మద్, మాజీ ఎంపీపి అంజిలయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

## - మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) :** క్రీడల ద్వారా క్రీడాకారుల కు ఉజ్వల భవిష్యత్తు ఉందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జోనల్ స్థాయి టోర్నమెంట్‌లో వాలీబాల్ అండర్ 14 విభాగంలో పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మోహ్సిన్ అఫ్రీన్, బి.వర్షిత, ఎం.హిమశ్రీ, సిహెచ్.చరన్‌లు మొదటి బహుమతి గెలుచుకోవడంతో ఈ మేరకు గురువారం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో ఆయనను ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలసి ఆయన చేతుల మీదుగు మెమోంటోలను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగంలో రాణించాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడలకు కొంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు బలపడడంతో పాటు శారీరక మానసిక ఉల్లాసాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు ఎస్ఎంసి కమీటీ మాజీ ఛైర్మన్ బద్దం కుమార్, ఉపాధ్యాయులు, తదితర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు...



రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కుసుమసముద్రం గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని కుసుమసముద్రం గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశవులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్డె రాములు, సతీష్, బాబు, శ్రీను సాయప్ప, స్థానిక నాయకులు మాసయ్య, భాస్కర్, రవి, యాదయ్య, షాజిత్, శ్రీదర్, రమేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంటారం మండల గురుకుల పాఠశాల మా దగ్గరనే పెట్టించండి సారు....



**బంటారం, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 4):** బంటారం మండలానికి మంజూరైన గురుకుల పాఠశాల ప్రస్తుతం మొయినాబాద్ మండలం తోలుకట్ట దగ్గర కొనసాగిస్తున్నారు.మా మండల కి చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు రాకపోకలకు లతీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అట్టి పాఠశాల ను బంటారం మండలంలోనే కొనసాగించాలని కోరుతూ బంటారం మండల కాంగ్రెస్ నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి వినతి పత్రం సమర్పి ంచారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి, అంజిల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య,శాకం నరసింహులు,యువ నాయకుడు కావాలి శ్రీకాం త్, నాగవరం వెంకటేశం,నూర్నంపల్లి నర్సింలు ,రొంపల్లి సంజీవ్ కుమార్ ( సన్నీ) నప్పరి ఎల్లయ్య,వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బై బై-గణేష్...

## ఘనంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు



**పూడూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4):** పూడూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గణేష్ నిమజనాలను ఘనంగా నిర్వహించారు.దేవనోని గుడా గ్రామం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణనాథుడిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లి యువకులు మహిళలు ఆటపాటలతో నృత్యాలు చేశారు.ఈసందర్భంగా వాడవాడలో భక్తులు దండకాలు వేస్తూ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తూ స్వాగతం పలికారు పలికారు.భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుచ్చన్న గ్రామ పెద్దలు వెంకటయ్య చిన్న నారాయణ దశరథ్ పెద్ద నారాయణ యువజన సంఘాల సభ్యులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనాథుడి కటాక్షం ప్రజలందరిపై ఉండాలి

## – మైసిగండి కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్ నాయక్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04): విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షం ప్రజలందరిపై ఉండాలని శ్రీనైపుణ్య ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి లక్ష్మీనర్సింహ్మారెడ్డి ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి సిరి సంపదలతో ప్రజలంతా ఆనందమయ జీవనం సాగించేలా అనుగ్రహించాలని గణనాథుడికి పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో ప్రతిష్టించిన పెద్ద వినాయకుడి ఉత్సవ మండపాన్ని గురువారం శ్రీనైపుణ్య ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి లక్ష్మీనర్సింహ్మారెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి జవహర్‌లాల్‌నాయక్ సందర్శించారు. ఈసందర్భంగా శ్రీనైపుణ్య ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి లక్ష్మీనర్సింహ్మారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటి ఆధ్వర్యంలో జవహర్‌లాల్‌నాయక్, లక్ష్మీనర్సింహ్మారెడ్డి తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవకమిటి సభ్యులు, భక్తులు సక్రి బాయి, తులసిరామ్, వినోద్, నరేష్, అమృనాయక్, విజయ్, బాబ, సికిందర్, చిన్న గోపి, అమర్‌సింగ్, సుమన్, సుధీర్, రాజు, పత్యా, పాండు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మిద్ద గ్రామంలో కృష్ణ త్రాగు నీటి కొరత...

### -అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న గ్రామస్తులు...

### -కాలి బిందెలతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా...



యాచారం,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4 ): మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో కృష్ణ నీటి సరఫరాకు అధికారుల నిర్లక్ష్యంతో అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్తులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు పి అంజయ్య మాట్లాడుతూ... గత ఆరు నెలల నుండి కురుమిద్ద గ్రామంలో నీటి ఎద్దడి నెలకొందని, ప్రధానంగా ఏడవ వార్డులోని కొన్ని కుటుంబాలకు కృష్ణ నీటి సరఫరా నిలిచిపోయిందని, అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినా పట్టించుకోలేదని మహిళలు ఆవేదనతో ఆరోపించారని తెలిపారు. అధికారులు గత 2011 జనాభా లెక్కల ప్రకారం నీటి సరఫరా చేస్తున్నారని, ప్రస్తుతం 2025 కు ఆ యొక్క నీటి సరఫరా సరిపోవడం లేదని, ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా ను అందరికి అందేలా చూడాలని అధికారులను కోరారు. సంబంధిత అధికారులు నీటి సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎం సురేష్, మహిళా సంఘం నాయకురాలు పి సావిత్రి, డివైఎఫ్ఐ నాయకులు విజయకుమార్, సిపిఎం పార్టీ నాయకులు గోవర్ధన్,సంజీవ మల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నంది వనపర్తికి దేవుడు విగ్రహాల ఊరేగింపు ట్రాలీ అందచేసిన రాం రెడ్డి



యాచారం,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4 ): బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి గురువారం రోజు నందికొనవర్తిలో దేవుడి విగ్రహాలు ఊరేగించే ట్రాలీని గ్రామానికి విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ... నంది వనపర్తి గ్రామం ఆలయాలకు పుట్టినిల్లు, చరితాత్మకమైన ఆలయాలు గ్రామంలో ఉన్నాయని, దేవుడి శోభాయాత్ర విగ్రహాలు గ్రామ వీధుల్లో ఇబ్బంది లేకుండా తిరగడానికి తన వంతు ఉడతా భక్తిగా ట్రాలీని గ్రామానికి అందచేస్తున్నట్లు తెలిపారు. నంది వనపర్తి గ్రామానికి ట్రాలీని అందచేసిన రామ్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, మానవ హక్కుల కమిషన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నరాల వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### దేశ వ్యాప్తంగా జి ఎస్ టి తగ్గింపు పై హర్షం వ్యక్తం చేస్తున్న సామాన్య ప్రజలు, వ్యాపారస్తులు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు: 4): మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జి ఎస్ టి నీ తగ్గించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు మండల పరిధిలోని అన్ని గ్రామాల సామాన్య ప్రజల తరపున, వ్యాపారుల ప్రత్యేక ధన్యవాదాలు జయ శ్రీకాంత్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ రోజు తీసుకొన్న ప్రతిష్టాత్మక నిర్ణయమని అమే తెలిపారు. ఈ నిర్ణయం వల్ల దేశంలో నీ అన్ని రాష్ట్రాల మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని మన ప్రధాన మంత్రి మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. నిత్యావసర వస్తువుల పై, అన్నిరకాల మెడిసిన్ లా పై న, ఆరోగ్య బిమాలపైన, ముఖ్యంగా మన విద్యార్థుల కు ఉపయోగపడే అన్ని సామగ్రి ల పైన, వ్యవసాయం పనిముట్లపైన, ట్రాక్టర్ల సామగ్రిపైన, ఎలక్ట్రికల్ వస్తువు ల పై న, మరియు టూవీల ర్, త్రివీల్లర్ వాహనంపై ఇలా ఎన్నో వస్తువులపై పన్నులను తగ్గించి నందుకు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాలల గణేశ్ జైబోలో బొజ్జ గణపయ్య మహరాజ్ కీ జై



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(. సెప్టెంబరు:3): మండల కేంద్రము లో ఈ రోజు సాయంత్రం గణనాథుని కి ఘనంగా పూజలు నిర్వహించారు. మండపం దగ్గర బాలలు కోలాటాలు, బ్యాండు బజంత్రీల మధ్య పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బాలల కమిటీ సభ్యులు, పెద్దలు శంకర్ స్వామి, బుచ్చయ్య. ఎన్. భుగ్గ రాజు, పాండు, ప్రకాశ్, ఎనుగొండ బాబు, ఎన్. ప్రభు. గ్రామంలో నీ అన్ని గణేశ్ మండపాల నిర్వాహకులు భక్తులు, వ్యాపారస్తులు, వివిధ భజన భక్త బృందం లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): దానాలలో కెల్లా అన్న దానం మహ దానం. వినాయక నవరాత్రులు పురస్కరించుకొని గురు వారం మండ లంలోని కొత్తూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో భవిష్య స్కూల్ సందడి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ భవిష్య స్కూల్ లో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జనంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తి పాటలతో సందడి చేశారు. భవిష్య స్కూల్ లో ప్రతిష్టించిన గణనాథునికి స్కూల్ కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి గురువారం ఉదయం పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తి పాటలతో మళ్లీ రావయ్య గణపయ్య అంటూ, గణనాథుని నామస్మరణతో జల్ పల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్0 4 ): మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు గా వ్యవహరించి తరగతి గదుల్లోని విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పాండు హాజరయ్యారు. అదే విధంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న యాదగిరి, శివలింగములు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, ప్రియాంక, సంధ్య పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):గణేష్ చించోలే జేబీకే నూతన స్మార్ట్ బజార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా గణేష్ చించోలే వారిని ఘనంగా సన్మానించారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): మామిడి పల్లి బాలాజీ వెంకటేశ్వరా స్వామి దేవాలయం నూతన కమిటీనీ గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సానేం శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, మామిడిపల్లి బాలాజీ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పిఎస్ పిఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం..




ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):** కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి యువజన సంఘాల ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించడం జరిగింది మండలంలో ఆంగ్ల బోధనలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న అపర్ణ టీచర్ ను సన్మానించడం జరిగింది.ఎక్కువ విద్యార్థులతో కేజీబీవీ పాఠశాల ఎస్ఓ దేవి కిషన్ స్పెషల్ ఆఫీసర్ అవార్డు అందుకోవడం జరిగింది. మరియు అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులని టీచర్స్ ను శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ...

గురువులని సన్మానించుకోవడం మన సాంప్రదాయం రేపటి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే గురువు మరియు సమాజ మార్గదర్శకులు రేపు భవిష్యత్తు బాగుండాలంటే నేటి ఉపాధ్యా యులపై ఆధారపడి ఉంది ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గౌరవించడం మన సాంప్రదాయమని కొనియాడారు సర్వేపల్లి రాధాకృష్ణ గుర్తుచేస్తూ ఉపాధ్యాయుడు నుండి ఉప రాష్ట్రపతి వరకు ఎదిగి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి అలాంటి వ్యక్తిని అందరు ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్, బిజెపి జిల్లా నాయకులు చంద్రలింగం, గాదె మైపాల్, బీజేవైఎం నాయకులు గడుసు మహిపాల్, అంతారం వెంకటేష్, మైత్రి యువజన సంఘం నాయకులు వెంకటేష్, నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివి...

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మీర్ మహిమూద్ అలీ...



హరీశ్వర్ రెడ్డికి నివాళ్ళు అర్పిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మీర్ మహిమూద్ అలీ. బిఆర్ఎస్ నాయకులు.

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరిశ్వర్ రెడ్డి పరిగి నియోజక వర్గానికి చేసిన సేవలు మరువలేనివి ప్రజల మనిషి హరీశ్వర్ రెడ్డి అని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మీర్ మహిమూద్ అలీ అన్నారు. గురువారం 2వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డితో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కోఆప్షన్ సభ్యులు మీర్ మెహమూద్ అలీ మాట్లాడుతూ.... నియోజక వర్గానికి సుదీర్ఘకాల పాలకునిగా, పేద ప్రజల గుండెల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరిశ్వర్ రెడ్డి చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతిగా, పోలీట్ బ్యూరోసభ్యునిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు సారధిగా నిలిచారని అన్నారు. ఆత్మీయంగా పలకరిస్తూ ఆపదలో ప్రజలను ఆదుకొని నేనున్నానని ధైర్యమిస్తూ వుండేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సమద్, హాజీ పటేల్, నయ్యూమ్, అబ్దుల్ బషీర్, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి బయలుదేరిన గణనాథుడు

## వెళ్లిరా గణపయ్య, మళ్లీ వచ్చే ఏడాది తిరిగిరా గణపయ్య



**బొంరాస్ పేట్ మేజర్ న్యూస్, : (సెప్టెంబర్ 04)**

మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో పోచమ్మ కాలనీ యువజన యూత్ తరపున పోచమ్మ కాలనీ టెంపుల్ దగ్గర నెలకొల్పిన మహాగణపతి తొమ్మిదికి రోజులపాటు నిత్యం భక్తితో వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాలనీలోని యువ నాయకులు గణనాథునికి వెళ్లిరా గణపయ్య మళ్లీ ఏడాది తిరిగి రా గణపయ్య అంటూ గంగమ్మ ఒడికి గణపయ్యను భక్తిశ్రద్ధలతో, బాజా భజంత్రీలు, మేనా తాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించి, మెట్లకుంట ఎల్లమ్మ చెరువులో నిమగ్నం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువజన నాయకుడు బైరమ అశోక్, కే రవి, వి లక్ష్మణ్, వి బీమా, బి బన్నీ, వి నవీన్, కే శ్రీను, బి శ్రీను, బి భరత్ ,బి రాజు, కే మహేష్, వి నరేష్, వి హనుమంతు, బి శ్రీనివాస్, తదితర యువజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని దానాలోకెల్ల అన్నదానం గొప్పది

## - మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమ



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) :**

అన్ని దానాలకన్న అన్న ధానం గొప్పదని ఇస్మాయిల్ ఖాన్ గూడ మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడ నవశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాధుని గురువారం దర్శించుకొని అనంతరం అన్న దాన కార్యక్రమంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపినని, అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. వినాయకుని మండపాల వద్ద నిర్వహిస్తున్న అన్నదానంతో ఎంతోమంది ఆకలి తీరుతుందని తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో పేదల ఆకలి తీర్చే విధంగా అసోసియేషన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ నుసద్వినియోగం చేసుకోవాలి

- మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- తాండూర్ రూరల్ సిఐ వై.నగేష్



**తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) :** మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రూరల్ సిఐ వై.నగేష్ కోరారు. తాండూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగి జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు ప్రజలు న్యాయవాదులు కృషిచేయాలన్నారు. కక్షిదారులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. లోక్‌అదాలత్ ద్వారా క్రిమినల్ కేసులతో పాటు సివిల్, బ్యాంకులు, చిట్‌ఫండ్స్ వంటి పలురకాల కేసులను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 13న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సిఎంఆర్ పురోగతిపై సివిల్ సప్లై, ఎఫ్‌సిఐ అధికారుల తనిఖీలు

- కొల్తూర్, రాంపల్లి రైస్ మిల్లుల్లో ఎటువంటి తేడాలు లేవు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04):**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సివిల్ సప్లై మేనేజర్ సుగుణబాయి ఆధ్వర్యంలో గురువారం సిఎంఆర్ (కస్టమైజ్డ్ మిల్డ్ రైస్) పురోగతి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ అధికారులతో కలిసి కొల్తూర్‌లోని వెంకటరమణ రైస్ మిల్లు, రాంపల్లిలోని ఫణీంద్ర ఫుడ్స్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. విజిలెన్స్ అధికారులు వెంకటరమణ రైస్ మిల్లును పరిశీలించగా, ఎఫ్‌సిఐ అధికారులు రాంపల్లిలోని ఫణీంద్ర ఫుడ్స్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుల్లో ఎటువంటి తేడాలు లేవని స్పష్టం చేశారు. మిల్లర్లకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ, సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.

## ఏదులాబాద్‌లో అట్టహాసంగా...

# జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలు

- టీఎస్‌డబ్ల్యుఆర్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 4):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలు గురువారం ఏదులాబాద్ ఘట్‌కేసర్ మండలంలోని టీఎస్‌డబ్ల్యుఆర్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల విద్యాశాఖ–సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో మండల స్థాయి విజేతలైన విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ. విజయ కుమారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. నృత్యం, సంగీతం, నాటకం, చిత్రలేఖనం వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించగా, పోటీ వాతావరణం ఉత్సాహభరితం గా సాగింది. జిల్లా స్థాయి కళా ఉత్సవాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని, ఇక్కడ గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబోతున్నారని ఐ. విజయ కుమారి తెలిపారు.

# గణేష్ మండపాలను సందర్శించిన డీసీపీ సునీతా రెడ్డి

## భక్తితో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించి, పోలీసులకు సహకరించాలి



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4): యాచారం మండల కేంద్రంలోని గ్రామాల్లో డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీ కే పి వి రాజుతో కలిసి గురువారం గణేష్ మండపాలు సందర్శించారు. ఈ సందర్భంగా నంది వనపర్తిలోని గణేష్ మండపాల్లో గణనాథున్ని దర్శించుకున్న డీసీపీ సునీతా రెడ్డి మాట్లాడుతూ... గణేష్ నవరాత్రుల్లో భాగంగా భక్తి శ్రద్దలతో పూజలు అందుకున్న గణపయ్యను అంతే భక్తి శ్రద్దలతో నిమజ్జనం చేయాలని గణేష్ మండపాల కార్యనిర్వాహకులకు, ప్రజలకు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్ట పడి చదివితే గొప్ప ఉద్యోగాలు, మంచి పదవులు వస్తాయని మహిళలను ఉద్దేశించి అన్నారు. మహిళలకు తాము ఎల్లప్పుడూ అండగా, అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. నంది వనపర్తి అమ్మోరు తోట కాలనీ గణేష్ మండపానికి తనకు స్వాగతం పలికిన కాలనీ వాసులకు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్ ఐ మధు, ఎస్ ఐ సత్యనారాయణ, ఎస్ ఐ ప్రియాంక, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మాగంటి సునీత గోపీనాథ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవరాత్రుల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాగంటి సునీత గోపీనాథ్ గురువారం పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: బహాదూర్పురా నియోజకవర్గం లో గల పలు గణేష్ మండపాలని కుటుంభ సభ్యులతో బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ దర్శించుకొన్నారు. ప్రత్యేకంగా దూద్ బౌలి ఉందా బజార్ లో సుమీత్ గౌడ్, సందీప్ గౌడ్ తదితర మిత్రమండలి జై వీర్ హనుమాన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక గణేష్ మండపం ని దర్శించుకొని ఇటీవల ఆ మండపం తరఫున 11 లక్షలతో వేయించి చేసిన సామజిక సేవలను కొనియాడడం జరిగినది. వీరు చేసిన సామజిక సేవలను యావత్ గణపతి మండపాల ప్రతినిధులు హంగులు ఆర్భాటాలకు వెళ్లకుండా ఇలా సేవ కార్యక్రమాలని ప్రోత్సహించాలని పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు.

## విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడే : కె.యం.ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడేనని కె.యం.ప్రతాప్ అభివర్ణించారు. గురువారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన ఎస్ కావ్య కు (572/600)కు, రెండవ ర్యాంకు సాధించిన పి హరిచరణ్ (560/600)లకు 10000 చొప్పున నగదు పురస్కారాన్ని వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులకు బహుమతులను ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో కష్టపడి చదివి మంచి ర్యాంకులను సాధించాలన్నారు. మంచి ర్యాంకులు సాధించిన వారికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పురస్కారాన్ని అందజేస్తామన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పద్యకవిత్వం 'వడియాలు' వడ్డించిన కవి డా.జనువాడ రామస్వామి!!

- తియ్యని పద్యాలు, కమ్మని 'వడియాలు'!!
- జనువాడ సాహితీ సృజన 19 గ్రంథాలు!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : డా.జనువాడ రామస్వామి కవి ,విశ్రాంత ప్రిన్సిపాల్. మెయి నాబాద్,చిలుకూరు స్వస్థలం. "ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణ"-కవిత్వంపై పీహెచ్‌డీ చేసారు.సాహిత్య సృజనేగాక, సామాజిక సేవలో ముందున్నారు. జనువాడ పార్వతమ్మ-ఆగమయ్య కవి తల్లిదండ్రుల జ్ఞాపకార్థము ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని చిలుకూరు గ్రామ పంచాయితిలో ఏర్పాటు చేసారు (2022),అమ్మానాన్న కు నివాళిగానే 'జనువాడ గెస్ట్ హౌజ్' యాదగిరి గుట్టలో నిర్మించారు(2024).చిలుకూరు మల్లికార్జున దేవాలయంలో ధ్వజస్తంభం నిర్మించారు(2019).19పుస్తకాలను ఆయన వెలువరించారు. శ్రీచిలుకూరి వేంకటేశ్వరశతకము, శ్రీచిలుకూరి శ్రీనివాసశతకము, శ్రీవెంకటాచల నివాస శతకము, తిరుమలేశ శతకము, కోనేటి రాయుని శతకము ..తదితర శతకాలను రచించి కవి జనువాడ చిలుకూరి బాలాజీపై తన భక్తిని చాటుకున్నారు.ఈనాటి లోకరీతిని పద్యరూపలో 'వడియాలు'-కవిత్వంగా మనకు తాజాగా అందించారు.సామాజిక కవిగా కీర్తిపొందారు. కందము, తేటగీతి, సీసము-పద్యప్రక్రియల్లో 'వడియాలు' పద్య కవిత్వం రాసారు జనువాడ రామస్వామి ఈ పద్యాలు మచ్చుకు ఇలా....ఇంతుల మాటలకర్థము /కొంతైనను తెలుసుకొనుము కోర్కెలు తీరన్/పంతానికి పోబోకుము/ఇంతులు ఈ దేశనాడి ఇహపరములకున్(3వ పద్యము), కారాగారము నేతల/తారా తోరణమయినది ధనదాహమునన్/వీరే తిహారు జైలుకు/మేరాభారత్ మహాన్ మిడుతల మేయన్(17), చదువానివాడే విజ్ఞుడు/చదివిన యుద్యోగ మేది సారము చూపన్/చదువే బాధించునిచట/చదువుల సామర్థ్యమిచ్చుట చాటునదాగున్ (30),నారి శక్తిని గూర్చి నానా కథలు చెప్పి/గడప దాటకమను కథలు ఎన్నో(65),ఆడితప్పని వంశమే ఆదినుండి/పెంకుటిల్లులే నాడు పెద్ద బంగ్లా/చీకు చింతలు లేనట్టి చిన్నగుడిసె/వెన్నదిన్నటి చోరుడే వెన్నుదన్ను(91), జాతిసంగతి మర్చిన జాణలిచట /మతము మమతను మరచిన మనసులిచట/కులము బలమంటు కునుకుదీయ/వర్గభేదముల్ సృష్టించి మార్గమనిరి(101)....ఇలా మొత్తం 153 పద్యాలు రాసారు జనువాడ. కవిత్వం బంగారం.బంగారుతీగల్లో ఈ పద్యాలు ముత్యాల హారంలా శోభిల్లుతున్నాయి. సాహితీవిందులో వడ్డించిన 'వడియాలు'-గా జనువాడ గొప్పపద్యాలను, కమ్మని పద్యాలను రచించారు!!




## గణేష్ నవరాత్రుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో ధరణి నగర్ శ్రీదేవి 124 డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు టీం సుముక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులు శేరిలింగంపల్లి కాగ్రెస్ మహిళ అధ్యక్షురాలు జయచేంద్రిక, సీనియర్ నాయకులు నల్ల సంజీవ రెడ్డిలతో పాటు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఈ ధరణి నగర్ లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో పూజ కార్యక్రంమం, అన్నసంతర్పణ విశిష్ట అతిధులుగా మముల్ని ఆహ్వానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ రూబెన్ నాయకులు రవి, మనెమ్మ, రాజ్యలక్ష్మి, సౌందర్య, శ్రీను, స్వరూప, సాయి, లాలన్ వెంకటకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 10,000 పర్యావరణ అనుకూల సీడ్ గణేశ్‌ల పంపిణీ : కాసాగ్రాండ్ స్ఫూర్తిదాయక చొరవ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : గణేష్ చతుర్థి పండుగను పచ్చదనంతో, పర్యావ రణాను కూలంగా జరుపుకునే లక్ష్యంతో రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థ కాసాగ్రాండ్ "సీడ్ గణేశ్" ప్రచారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఫ్లాగ్‌ఆఫ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విత్తనాలను కలిగిన మట్టి విగ్రహాల రూపంలో 10,000 పర్యావరణ స్నేహపూర్వక గణేశ విగ్రహాలను నగరంలోని వివిధ హౌసింగ్ సముదాయాలకు పంపిణీ చేశారు. వీటిని నిమజ్జనం చేసిన తర్వాత మొక్కలుగా పెరిగే విధంగా రూపొందించారు. దీంతో భక్తి, సంప్రదాయం మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు పచ్చదనం అందించే చొరవగా మారింది.ప్రచార వ్యాన్ ప్రతి ప్రాంతానికి చేరి విగ్రహాలను అందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణపై చైతన్యాన్ని పెంపొందించింది. నివాసితులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ ఆలోచనాత్మక ప్రయత్నానికి మద్దతు తెలిపారు.

# బతికున్నంత వరకు పేదల కోసం పోరాడుత...

- పేద ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం
- గాజీపూర్‌లో గణపయ్యకు పూజలు చేసిన తాండూరు నియోజక వర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు



పెద్దేముల్ మండల గాజీపూర్‌లో గణపతి పూజ కార్యక్రమంలో పాల్గోన్న నర్సిములు, ఎస్‌ఐ వే ణుకుమార్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): బతికున్నంత వరకు పేదల కోసం శాయ శక్తుల పోరాడుతానని ...పేద ప్రజలకు సేవ చేయడం భాగ్యం కల్పించడం దేవుడు ఇచ్చిన వరమని తాండూరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు. గురువారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో భవాని మాత యూత్ అధ్వర్యంలో భవాన్ని మాత దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. తోమ్మిది రోజుల పాటు బోజ్జ గణపయ్యను ప్రతిష్ఠించడం ఎంతో సంతోష ంగా ఉందన్నారు .పట్టణాలకు ధీటుగా గ్రామాలల్లో కూడ భక్తి భావం పెరుగుతుందన్నారు. గతంలో గ్రామానికి ఓ వినాయకుడిని పెట్టడం ఎంతో గోప్ప విషయమని, ఆలాంటి వినాయకులను ప్రతి గ్రామాలల్లో ఐదు నుండి 20 వరకు ప్రతిష్ఠించడం ఎంతో సంతోషమన్నారు. వినాయకుడిని ప్రతిష్ఠించి నాటి నుండి నిమర్జనం జరిగే వరకు ఏలాంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా కమిటి సభ్యులు భాధ్యతగా తీసుకోని పండుగలను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామాలల్లో యువకులు , గ్రామ ప్రజలు ఏలాంటి భగవంతుని, సేవ కార్యక్రమాలు చేసిన తాను ముందుంటానన్నారు. అదే విదంగా పండుగల సమయంలో పోలీసులకు కూడ సహకరించాలన్నారు. హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి అధ్వర్యంలో పెద్దేముల్ మండలంతో పాటు తాండూరు, యాలాల, బషీరాబాద్, వికారాబాద్ నియోజక వర్గ బంట్వారం, కోటపల్లితో పాటు పలు గ్రామాలల్లో వందల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్‌లు చేయడంతో పాటు ప్రతి నెల వారికి చికిత్సలు కూడ చేయించడం జరిగిందన్నారు. పెద్దేముల్ ఎస్‌ఐ వే ణుకుమార్ మాట్లాడుతూ వినాయకులను సరైన సమయంలో నిమర్జనం చేస్తే అదే ఎవతో గోప్ప సంతోషం అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి పాటలతో బోజ్జ గణపయ్యకు నిమర్జనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రము నాయక్ , ప్రకాష్‌రెడ్డి, చిన్న సంఘమేశ్వర్, కమిటి సభ్యులు నాగభూషనం, యువకులు బాల్‌రాజ్, శ్రీనివాస్, ఆనందం, ఖాజ, జగదీష్, సాయి, అరవిందుతో పాటు తదితరులు పాల్గోన్నారు.



ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములుకు సన్మానం చేస్తున్న కమిటి సభ్యులు

# పెద్దేముల్‌లో16 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు

- నేడు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానం
- ఎంఈఓ నర్సంగ్‌రావు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): సర్వేపల్లి రాధకృష్ణ జయంతి సందర్భంగా పెద్దేముల్ మండల స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరుగుతుందని పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతి పాఠశాలల నుండి 16 మంది ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించడం జరిగిందన్నారు. వారికి ఈ నెల 6న తాండూరు నియోజక వర్గంలోని వినాయక కన్వేక్షన్ హల్‌లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ సాయంత్రం 4గంటలకు ప్రారంభం అవుతుందని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గోని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. నర్సిరెడ్డి (పెద్దేముల్) , మాద నరేష్ (తట్టెపల్లి), చెన్నారం సురేష్ (అడ్కిచెర్ల), మురళీ (ఇందూరు), విజయకుమార్ (తట్టెపల్లి), తన్వీర్ ఫాతీయ (ఇందూరు) ,పర్వీన్ (పెద్దేముల్), ఆంజయ్య (పెద్దేముల్) , రాఘవేందర్ (రుద్రారం), పుష్పలత (ఇందూరు), ఆంజనేయులు (పెద్దేముల్), శాంతి (సిద్దన్నమడుగుతండా), జ్యోతి (నాగులపల్లి), విజయ నర్సిములు (జనగాం), రోజ (అడ్కిచెర్ల), అలవేలు మంగమ్మ (ఆత్మార్‌తండా)ల ఉపాధ్యాలను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందరు పాల్గోని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

# ఎంఐఎం పోరాటంతోనే షాదీఖానాకు నిధులు మంజూర్

- ఎంఐఎంపై విమర్శలు చేస్తే సహించేది లేదు
- ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 4): ఎంఐఎం పోరాటంతోనే నూతన షాదీఖానా నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేసిందని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం కొడంగల్‌లో నూతన షాదీఖానా శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు ఎంఐఎం పార్టీపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. గత ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న షాదీఖానా గురించి ఎంఐఎం ఆధ్వర్యంలో ధర్నాలు, ఆందోళనలతో ప్రభుత్వాలపై వత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే ఇటీవలే నూతన షాదీఖానా నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.50 కోట్లు మంజూర్ చేసిందన్నారు. ఎంఐఎం పోరాటంతోనే ప్రభుత్వం నిధులు మంజూర్ చేయడాన్ని జీర్ణించుకోలేక తమతోనే సాధ్యం అవుతుందని చెప్పడం హస్యస్పదంగా ఉందన్నారు. కొడంగల్‌లో శిథిలావస్థలో ఉన్న షాదీఖానా గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. కొడంగల్‌లో అన్నీ వర్గాల ప్రజలకు ఎంఐఎం పార్టీ అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. అదే విధంగా కార్గిల్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి గతంలో షాదీఖానా ఆవరణలో బోరును ఎవరు మంజూర్ చేశారో తెలుసు కోవాలన్నారు. ముస్లిం, మైనారిటీల సమస్యలను పట్టించుకోకుండా స్వలాభం కోసం పాకులాడుతూ ఎంఐఎం పార్టీపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. వాస్తవాలు గ్రహించి మాట్లాడితే బాగుం టుందన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్‌హుసేన్, షేక్ రుమాన్, ఎండీ.అజహర్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.ముర్తజా హుసేన్, రమేశ్ నాయక్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిరెడ్డిపల్లి, రాకంచర్ల భజన మండలి సభ్యులకు ఢిల్లీకి ఆహ్వానం



నవాబుపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04 ): నవాబుపేట్ మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాకంచెర్ల భజన మండలి సభ్యులకు డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ ఐదున ఢిల్లీకి రావాలని ఆహ్వానం అందింది. గురు బ్రహ్మోత్సవం 2025 సందర్భంగా కీర్తనలు ఆలపించడానికి ఆంధ్ర తెలంగాణ వేదిక కానుంది జీఎంకే ఫౌండేషన్ జి మణికంఠ ఆధ్వర్యంలో 35 మంది సభ్యులతో కూడిన బృందం హాజరుకానున్నారు. మాదిరెడ్డిపల్లి గ్రామస్తులకు ఢిల్లీలో ఆహ్వానం అందినందుకు గాను గర్వంగా ఉందని గ్రామస్తులు వారికి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ది లెజెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయకుడి నిమజ్జనం....



చేవెళ్ల,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేసారం గ్రామంలో ది లెజెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జనం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి చేవెళ్ల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. చిన్నారులు డ్యాన్స్ లతో అలరించారు. ఈ కార్యక్రమంలో గల్లీ యువకులు, చిన్నారులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న...

### తూము కుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 4): అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని, విఘ్నేశ్వరుని వద్ద అన్న ప్రసాదం స్వీకరించిన వారికి ఆయన ఆశీస్సు లు ఎల్లప్పుడూ ఉంటాయని తూము కుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ అన్నారు. గురువారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కాలనీలో నవరాత్రి ఉత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ సర్పంచ్ నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేష్ యాదవ్ మాట్లాడుతూ "భగవంతుని ఆశీస్సులతోనే మనం చేసే అన్ని కార్యక్రమాలు సఫలమవుతాయి. ఆయన అనుగ్రహంతోనే మనం అందరం ముందుకు సాగాలి" అని అన్నారు.

# గాజీపూర్‌లో పీఏసీఎస్ డైరక్టర్ గణ నాథుడికి పూజలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)**:
పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో తోమ్మిది రోజుల పాటు పూజలు అందుకుంటున్న గణనాథుడికి గురువారం పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరక్టర్ ఉప్పరి మల్లెశం ఘనంగా పూజలు చేశారు. ప్రతి గ్రామంలో వినాయకులను ప్రతిష్టించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరికి భక్తి భావం కలిగి ఉండాలన్నారు. గ్రామాలల్లో యువకులు, గ్రామ పెద్దలు ఏలాంటి కార్యక్రమాలు చేపట్టిన తమ వంతు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.గణ నాథులకు పూజలు చేసే భాగ్యం కలుగడం ఎంతో అదృష్ట మన్నారు. పండుగలను గ్రామాలల్లో కుల మత బేదం లేకుండా ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలన్నా రు. గ్రామ పెద్దలు, పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, మండల మాజీ కో- ఆక్షన్ సభ్యుడు నషీర్, మైపాల్‌రెడ్డి, ఆంజితో పాటు తదితరులు పాల్గోన్నారు.


పెద్దేముల్ మండల గాజీపూర్‌లో పూజలు చేస్తున్న పీఏసీఎస్ డైరక్టర్ మల్లెశం


మల్లెశంకు సన్మానం చేస్తున్న గాజీపూర్ వినాయక సమితి సభ్యులు

# పెద్దేముల్‌లో చిన్నారుల కోలహటంతో గణేష్ శోభయాత్ర ...

## • పెద్ద సంఖ్యలో పాల్గోన్న భక్తులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)**:
గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో గణేష్ శోభయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. తోమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులకు భక్తులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. పలు మంటపాల వద్ద భక్తులకు అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు.

మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సవంగా పాల్గోన్నారు. నిమర్జనంలో ఏలాంటి సంఘటనలు జరుగకుండా పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆటలు, నృత్యాల మధ్య గణేష్ శోభయాత్ర కొనసాగింది. గ్రామ ప్రజలతో పాటు పలు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు. తోమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును భక్తులు పోటి పడి దక్కించుకున్నారు. సాయంత్రం 6గంటల నుండి మధ్య రాత్రి వరకు గణ నాథుడి శోభయాత్ర కోనసాగింది. అదేవిదంగా పెద్దేముల్ మండలంలోని గాజీపూర్, మంబాపూర్, గోపాల్‌పూర్, మారేపల్లి, జనగాం, కందనెల్లితండా, బుద్దారం,నాగులపల్లితో పాటు పలు గ్రామాలల్లో వినాయకుడి నిమర్జనాలు ఘనంగా నిర్వమించారు. గణ నాథులకు రంగు రంగుల లైట్లు వేసి బ్యాండు, బజంత్రీల మధ్య ఉరేగించారు. అనంతరం కోటపల్లి ప్రాజెక్టు, పెద్దేముల్ వద్ద వాగుల్లో నిమర్జనం చేశారు.


పెద్దేముల్‌లో గణేష్ శోభయాత్ర


నిమర్జనంలో పాల్గోన్న భజన భక్తులు


బోజ్జ గణపయ్యకు హరతులు ఇస్తున్న చిన్నారులు


ఆకట్టుకున్న చిన్నారుల కోలాహటం

# దన్నారంలో లడ్డు రూ. 1,1200

## • వేలం పాటలో దక్కించుకున్న చిట్యాల వెంకట్రాంరెడ్డి



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 04)**:
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ ధన్నారం గ్రామంలో హనుమాన్ మందిర్ ఆలయంలో గురువారం వినాయకుని లడ్డూ వేలంపాట జరిగింది. ఈ వేలం పాటలో స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొని పోటా పోటీ జరగగా చిట్యాల వెంకట్రాంరెడ్డి 1,12000 వేలకు కైవసం చేసుకున్నారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు



**కొడంగల్, సెప్టెంబరు 4 (మేజర్ న్యూస్)**: కొడంగల్ పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో కొలువుదీరిన గణనాథుడిని మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. 9 రోజుల పాటు నిత్య పూజలందుకున్న గణనాథుడిని శ్రీశైలంలో నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తరలించారు. ఈ కార్యక్రమంలో కిట్టుస్వామి, చందు, రాజు, రాధాకృష్ణ, శివ, హనుమంతు, మధు, భరత్, వెంకట్రాములు, నవీన్, భాను, గౌరీ, పవన్, శ్రీను, లోకేశ్, జస్వంత్‌రెడ్డి, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం...

## • 9 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా

### ఎంపిక ఎంఈఓ వెంకటయ్య



**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)**: భారత ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని తాండూరు మండల పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా 19 మందిని ఎంపిక చేయడం జరిగింది.అందులో భాగంగా ఈనెల 6న తాండూరు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంఈఓ వెంకటయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున మండల పరిధిలోని ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ వెంకటయ్య ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా రమేష్ ఎంపిక..

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04)**: వికారాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఉప్పరి రమేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... విద్యార్థులకు చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు. దీంతో మరింత ఉన్నతమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో మండల ఉపాధ్యాయులు ప్రశంసించారు.


జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు రమేష్